# TAM పత్రిక

JANUARY 2018 VOLUME: 4 ISSUE: 1

## నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలతో



### కార్యక్రమాలు


- 7 దసరా, దీపావళి
- 38 ఆహార దానం
- 41 క్రిస్మస్


### కథలు


- గర్ల్ ఫ్రెండ్ 15
- మరో తరం 20


### ఇతరములు


- అమెరికాలో గృహహింస 24
- కవితలు 30


## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

www.tamaryland.org

# ADVISORY BOARD



**Dr. Yadla Hema Prasad**



**Dr. Narisetti Innaiah**



**Mr. J Subbarayudu**



**Smt. Rajashree Pakala**



**Mr. Meer Abdullah**

ఎల్లప్పుడూ విలువైన సలహాలు ఇస్తూ, అన్ని రకాలుగా సహాయం అందించే మా సలహా మండలి సభ్యులు శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, శ్రీమతి రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్ల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# FOUNDERS



**Srinivas Kukatla**
**Founder**



**Srini Samineni**
**Co-Founder**



**Venkat Yarram**
**Co-Founder**



**Suresh Geda**
**Co-Founder**

శ్రీనివాస్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, వెంకట్ యర్రం, సురేష్ గెడ...ఈ నలుగురు TAM కు నాలుగు స్థంబాలై మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఒక్క తాటి పైకి తెచ్చే కార్య సాధనలో విజయవంతమయ్యారు. వీరి కృషికి ఫలితంగా ఆగస్టు 15, 2015 న TAM ఆవిర్భవించింది. మేరీలాండ్ లోని తెలుగు వారందరికీ సుపరిచితులైన వీరి స్నేహభావమే ఎన్నో కుటుంబాలను TAM సభ్యులుగా చేసింది. పదవులతో సంబంధం లేకుండా మేరీలాండ్ లోని తెలుగు వారి మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా వీరు ఎల్లప్పుడూ పాటు పడతారు.

# BOARD OF DIRECTORS



**Raj Yaramala - Chairman**



**Kalyani - Secretary**



**Suma Donga**



**Jagadish Ganapathinedi**



**Anuradha Oruganti**



**Venkat Naraharisetty**



**Rakesh Madhav**



**Srini Samineni**

# EXECUTIVE COMMITTEE



**Suresh Geda**
President



**Subbu Sista -**
Previous President



**Naga Prasad Ganapaneni**
Vice President



**Murali Batchu**
General Secretary



**Venkat Kukatla**
Jt. Secretary



**Nagaraju Krishna**
Treasurer



**Kiran Velivelli**
Jt. Treasurer

# TAM పత్రిక

## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 5 |
| సంపాదకీయం | 6 |
| TAM దసరా దీపావళి | 7 |
| గర్ల్‌ఫ్రెండ్ (కథ) | 15 |
| సంక్రాంతి ఎప్పుడు | 19 |
| మరో తరం (కథ) | 20 |
| అమెరికాలో గృహహింస | 24 |
| మరో వత్సరం (కవిత) | 27 |
| సంక్రాంతి కవితలు | 30 |
| తైల వర్ణ చిత్రాలు | 31 |
| రూబిక్స్ చెస్ ఛాంపియన్‌షిప్ | 33 |
| శుశ్రుతుడు | 36 |
| సిసలైన సంతోషం | 38 |
| క్రిస్మస్ వేడుకలు | 41 |
| Crossword | 46 |



జనవరి 2018



ప్రధాన సంపాదకులు

Editor in Chief

రాజశేఖర్ చెరుకూరి

నిర్వాహక సంపాదకులు

శ్రీనివాసరావు దామా



The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.



TAM Patrika

Telugu Association of Maryland

Phone: 410-562-1874

tampatrika@tamaryland.org

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం



## అధ్యక్షుని సందేశం

పచ్చటి పొలాలు... దండిగా పండే వరి... చక్కటి తోటలు.. చేపల చెరువులు... అన్నింటికీ మించి ఆత్మీయుల అంతులేని అభిమానం... ఇదీ కళ్ళు మూసుకుంటే నాకు కనిపించే మా గోదావరి. మరి అలాంటి కోనసీమను, తెలుగింటిని వదిలి అమెరికా లాంటి దూరదేశానికి రావల్సి వస్తుందని పదమూడేళ్ళ క్రితం కల్లో కూడా అనుకోలేదు. కాల మహిమో కంప్యూటర్ చలవో సగటు తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లలా నేను కూడా అమెరికా వచ్చాను. డబ్బుకి ఈ దేశంలో కరువు లేకపోయినా...డబ్బుని మించినవెన్నో కోల్పోయిన భావన మొదట్లో కలిగేది. మనుషులందరూ మీటలు నొక్కే యంత్రాల్లా కనపడేవారు. దీని నుండి బయటపడే మార్గం ఏమిటా అని ఆలోచిస్తే చుట్టూ ఉన్న తోటి తెలుగు వారే సమాధానంగా కనపడ్డారు. తెలుగు నేలని వదిలానే కానీ...తెలుగుదనాన్ని కాదు కదా అని మనసుకి స్ఫురించింది. మందితో మమేకమైతే కోల్పోయినవన్నీ తిరిగి వస్తాయి అనిపించింది. అనుకున్నదే తడవుగా స్నేహితులతో కలిసి చిన్న చిన్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం...తెలుగు సంస్థల్లో సభ్యుడిగా చేరి తెలుగు వారితో కలిసి నడవడం చాలా ఆనందాన్నిచ్చాయి.

తెలుగుదనంతో పాటు తెలుగు వారు ఎప్పుడూ కోరుకునేది తెలుగింటి కమ్మటి భోజనం. అమ్మ చేతి వంటను మరిపించలేక పోయినా సాధ్యమైనంత వరకు నేను పని చేసిన సంస్థల్లోని కార్యక్రమాల్లో తెలుగు వారి రుచులైన పూతరేకులు, ఉలవచారు నుండి రాగి సంకటి, కొత్త మామిడికాయ పచ్చడి వరకు అవసరమైతే భారత దేశం నుంచి ఎన్నో ప్రయాసలకోర్చి తెప్పించిన సందర్భాలు కోకొల్లలు. మంచి భోజనం ద్వారా వచ్చే ఆశీర్వాదం మరియు మంచి పనుల చేత కలిగే ఆశీస్సులకు మించిన అదృష్టం కంటే ఇంకేమీ గొప్పవి కావని నా ప్రగాఢ విశ్వాసం.

ఎన్ని సంస్థల్లో పని చేసినా మేరీలాండ్ తెలుగు సంఘం (TAM) లో పనిచేసే అవకాశం కలగడం ఒక మరిచిపోలేని అనుభూతి. దీని స్థాపనలో కూడా నేను భాగస్వామినవ్వడం నా అదృష్టం. కుల మతాలకు, ప్రాంతీయవాదాలకు అతీతంగా, సేవా భావం మెండుగా కలిగిన సభ్యులతో నిండిన TAM సంస్థలో ఎన్నో పదవుల్లో పని చేసి 2017-18 కి గాను అధ్యక్షుడిగా ఎన్నికవడం ఎంతో గర్వంగా ఉంది. అంతే కాదు..ఇది మరింత బాధ్యతను పెంచింది. గొప్ప స్నేహితులను, అభిమానాన్ని, ప్రేమను, గౌరవాన్ని ఇచ్చి, కన్న వారికి, ఊరికీ దూరంగా ఉన్నానన్న భావన తొలగిస్తూ స్వంత కుటుంబాన్ని మరపించే TAM అభివృద్ధికి సహాయపడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశేష కృషి చేస్తానని, తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు గౌరవాన్ని తీసుకొచ్చే పనులు చేస్తానని...ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. అలాగే తెలుగు సంఘాలంటే చిన్న చూపు చూసే కొందరి అభిప్రాయాలు మార్చే దిశగా సంస్థని ముందుకు తీసుకెళతానని వాగ్దానం చేస్తున్నాను.



ఇట్లు..మీ..

సురేష్ గెడా

# సంపాదకీయం

# లక్ష్యం



కొత్త సంవత్సరం వచ్చేసిందోచ్ !!

ఎందుకంత ఉత్సాహం అనుకుంటున్నారా? మరి కొత్త సంవత్సరం వచ్చేసింది అంటే కొత్త లక్ష్యాలను నిర్దేసించుకోవాలి కదా..
ఈసారి తప్పకుండా చేసెయ్యాలి...అనుకున్నది సాధించాలి..ఐదు నూటైదు అయినా జరగాల్సిందే...లాంటి మంగమ్మ శపథాలు సరే సరి.
మాటలు కోటలు అయితే దాటతాయి...కానీ ఎంత వరకూ సాధిస్తారు అనేది పెక్కు మంది విషయంలో ప్రశ్నార్ధకమే.
మగ వారు అయితే ఈసారి సిగరెట్లు మానెయ్యాలి, తాగుడు మానెయ్యాలి అని ఎక్కువగా అనుకుంటారు.
ఇక ఆడవారి విషయంలో ఈ సారి జీరో సైజ్ అవ్వాలి..ఇంకా ఏదో చేసెయ్యాలి అని లక్ష్యాలు ఎక్కువగా పెట్టుకోవడం చూస్తాం.
అసలు ఎవరన్నా కొత్త సంవత్సరం ఏం నిర్ణయాలు తీసుకున్నావ్ అంటే..."ఏమీ లేదు" అని చెప్పడం ఎంత నామోషీ మరి !!

మళ్ళీ కొత్త సంవత్సరం వస్తుంది.

కొత్త లక్ష్యాలు పెట్టుకోవాలంటే పాతవి సాధించాలి కదా. పాతవి ఇంకా పూర్తి అవ్వకుండా కొత్త లక్ష్యాలు పెట్టుకోవడం తప్పు కాబట్టి .. మనం అసలు తప్పులు చేయం కాబట్టి.. మళ్ళీ అవే లక్ష్యాలు షేం టూ షేం..

ఇంతకీ మనం లక్ష్యాలను సాధించకపోవడం వెనక కారణాలు వెతుకుతామా? అసలు లక్ష్యాల గురించి ఆలోచించే సమయం లేదు మిత్రమా అంటే అవి ఫెయిల్ అవ్వడానికి కారణాలు వెతికే సమయం ఎక్కడిది..మీరూ మీ జోకులూ..అసలే మనం గజి బిజి...సారీ బిజీ బిజీ.

ఇక నిజంగా విషయానికి వస్తే నిర్దిష్టమైన లక్ష్యాలు పెట్టుకోవడం చాలా అవసరం. సగానికి సగం అయిపోదాం అనుకోవడం కంటే ఎన్ని కేజీలు తగ్గుదాం అని ప్రణాళిక వేసుకోవాలి. ఈ రోజు నుండి సిగరెట్, తాగుడు మానేద్దాం అనుకోవడం తెలివైన పని కాదు. రోజుకి, నెలకి ఎంత మోతాదులో తగ్గిద్దాం అని నిర్దేసించుకోవడం తెలివైన పని. దాని వల్ల నెలకో రెండు నెల్లకో తమ లక్ష్యాలు బేరీజు వేసి చూసుకోవడం సుళువు అవుతుంది. ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. అన్నింటికి మించి వచ్చే సంవత్సరం కొత్త లక్ష్యాలు పెట్టుకునే అవకాశం వస్తుంది.

మనకి మనమే అవకాశం ఇచ్చుకోలేకపోతే ఎలా?

మరి లక్ష్యాలు ఎలా నిర్దేసించుకోవాలో తెలిసింది కదా..

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# TAM దసరా దీపావళి సంబరాలు - 2017

విజయదశమి సంబరాలు, దివ్య దీపావళి సోయగాలు కలగలిపి కన్నుల పండుగగా అక్టోబరు 29, 2017న మేరీలాండ్ లోని ఇలానోర్ రూస్వెల్ట్ హైస్కూల్‌లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ ఘనంగా నిర్వహించింది. తొమ్మిది గంటల పాటు నిరంతరాయంగా సాగిన ఈ వేడుకలో పాలుపంచుకునేందుకు దాదాపు 800 పైచిలుకు మేరీలాండ్ తెలుగు కుటుంబీకులు వరుణ దేవుని హోరును సైతం లెక్క చేయకుండా హాజరయ్యారు.

పండితుల మంగళ హారతులతో శుభప్రదంగా ఆరంభించబడిన ఈ వేడుకలు చిన్నారుల ఆట పాటలు, నృత్యాలతో సందడిగా సాగాయి. తెలుగు సంస్కృతిని, పండుగలను ప్రతిబింబించే కార్యక్రమాలతో సభికులను విశేషంగా అలరించాయి. కార్యక్రమానికి సభ్యుల తల్లిదండ్రులు కూడా కొంతమంది హాజరయి చాలా కాలం తరువాత మనసుకి హత్తుకునే విధంగా కార్యక్రమాలు సాగాయని TAM ని హృదయపూర్వకంగా దీవించారు. ఈ సందర్భంగా TAM సభ్యులు రచించి, నటించిన "డేరా బాబా" నాటకం సభికులను కడుపుబ్బ నవ్వించింది. TAM సభ్యులు ఆలపించిన పలు పాటలు అతిధుల మన్ననలు చూరగొన్నాయి.

వినోదంతో పాటు తెలుగు రుచులతో కూడిన విందు భోజనం పెట్టడంలో TAM అందెవేసిన చెయ్యిగా అందరికీ తెలిసిందే. అదే మంచి పేరును కొనసాగిస్తూ బొబ్బట్లు, కేసరి తో మొదలై ఉలవచారు, రాగి సంకటి, ఆవకాయ, గోంగూర పచ్చడి, గడ్డ పెరుగు వంటి రుచులెన్నో సభ్యుల జిహ్వని సంతృప్తి పరిచాయి.

2016-17 సంవత్సరానికి గాను అద్యక్షునిగా చేసిన సుబ్బు శిస్ట గత సంవత్సర కాలంలో TAM తలపెట్టిన ముఖ్య కార్యక్రమాలన్నింటిని సభికులకు తెలియ చెప్పారు. 2017-2018 కాలానికి గాను నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సురేష్ గెడా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి TAM ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళతానని వాగ్దానం చేశారు. TAM ముఖ్య వ్యవస్థాపకులు కూకట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ TAM సభ్యులందరూ కలసికట్టుగా పని చేసి తెలుగు సంస్థలకి తలమానికంగా నిలుపుతామని తెలియజేశారు.

విందు భోజనం తరువాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగు సినీ గాయనీ గాయకులు, చూడ ముచ్చటైన జంట హేమచంద్ర, శ్రావణ భార్గవిలు ఆలపించిన మెలోడీలు, హుషారైన యుగళ గీతాలు సభకు హాజరైన వారిని ఉర్రూతలూగించాయి. ప్రేక్షకులను కార్యక్రమంలో భాగస్వాములను చేసి పిన్నలను, పెద్దలను తమ గానంతో నాట్యం చేయించారు. చివరిగా జాతీయగీతాలాపనతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.






నూతన అధ్యక్షుడు సురేష్ గెడా ని సభకు పరిచయం చేస్తున్న అప్పటి అధ్యక్షుడు సుబ్బు శిస్ట





ఉద్దేశించి ప్రసంగిస్తున్న అధ్యక్షుడు సురేష్ గెడా

బుర్ర కథ వినిపిస్తున్న కళాకారుడు




TAM పత్రిక 2017 ప్రత్యేక సంచిక ఆవిష్కరణ






గానం చేస్తున్న TAM సభ్యులు శ్రీనివాస్ పిగిలం, షఫి సయ్యద్


























TAM సభ్యులచే డేరా బాబా నాటకం













# Our Proud Sponsors

Paradise
Indian Cuisine

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI LEVEL 3

ISO 9001:2008

ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# Our Proud Sponsors

C-HIT


- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com



SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

REALTOR® MRIS®

# గర్ల్‌ఫ్రెండ్

- రవి కొప్పరపు



మొన్నామధ్య ఇంట్లో ఏదో సర్దుతూ ఉంటే  కొన్ని పాత ఫొటోలు దొరికాయి. నేను కాలేజీ అయిపోయిన తరువాత వేరే చదువుల కోసం వెళ్ళినప్పటివి. అవి ఒకొక్కటి చూస్తున్నప్పుడు, ఒకొక్క జ్ఞాపకాల తెర తెరుచుకుంది.  ఒక ఫోటో చూసి ఆగాను. అనుభూతులన్నీ ఉప్పెనలా ఒక్క సారిగా వచ్చాయి....నా గర్ల్ ఫ్రెండు ని చూసి. పెళ్ళైన తరువాత కూడా, ఎప్పుడో కాలేజీలో ఉన్న ప్రియురాలినే ఇంకా తలుచుకుంటుంటే తప్పా?  తనని గుర్తుచేసుకుంటూ, ఆ అమూల్యమైన రోజులు మళ్ళీ రావాలనుకోవడం మంచిదా? అసలు ఇలాంటి చెత్త ప్రశ్న అడగడం కూడా వేస్ట్ అంటారా? ఆ మాత్రం ఇంగితం లేకుండా, ఇద్దరికీ పెళ్ళిళ్ళై పిల్లలు కూడా పుట్టిన తరువాత కూడా ఇంకా పాతకాలపు 'ఫీలింగుల ' మీద బతకడం ఏంటి అంటారా?  కాని 'మనసు మాట వినదు ' అనే తింగర సినిమా డైలాగులు చెప్పను కాని, మీకు ఓపిక వుండి వింటానంటే,  నా ప్రేమ కథల అన్నిట్లోని గాఢమైన  కథ చెప్తాను (అవును, అందరి లానే, నాకు చాలా ప్రేమ కథలు వున్నాయి). నేనెందుకు ఆ ప్రశ్న అడిగానో మీకు అర్థం అవుతుందని ఆశిస్తాను.  ఆమెతో గడిపిన ఆ కొద్ది సమయం, అపూర్వమైన దృశ్య కావ్యం. తలుచుకున్నప్పుడల్లా, ఒక తియ్యని బాధ...ఇప్పటికీ అలానే తనని చూడాలని, చూస్తూనే వుండిపోవాలనే అసాధ్యమైన ఆశ.

మా ఊర్లో బ్యాచిలర్స్ అయ్యాక, పై చదువులకి వేరే ఊరెళ్ళాను. ఇది ఇరవై ఏళ్ళ పై మాటే. మొదటి సారి తనని కాలేజీలో కలిసాను. ఎవరో ఇంకో అమ్మాయితో వచ్చింది, పరిచయం చేసుకున్నాము. ఆ మొట్ట మొదటి సారి చూసినప్పుడే గుండెల్లో గంటలు, అవీ ఏవీ మోగలేదు (అలా మోగిన గోల ప్రేమ కథలు నాకు అచ్చి రాలేదు). మామూలు పరిచయమే.  కాని తనది చూపు తిప్పుకోలేని సౌందర్యం.  నన్ను నమ్మండి. అద్భుత సౌందర్యం అనేది అతిశయోక్తి కాదు. ఇది మీకు ముందు ముందు తెలుస్తుంది. గులాబీ, పాలు కలిపిన ఛాయ. చంద్రబింబం లాంటి గుండ్రని మొహం.  అన్నిటికన్నా కట్టిపడేసేది తన కళ్ళు. వాటిని చూస్తే భయం/సమ్మోహనం కలిపి వుండే ఫీలుంగు. భయం ఎందుకంటే, అవి పిల్లి కళ్ళలా వుంటాయి. ఎవరో శ్రద్ధ పెట్టి పేర్చినట్టు వుండే సమ్మోహనమైన కనుబొమ్మలు. తను మాట్లాడితే, ఆ కంఠ స్వరం ఎంత హాయిగా అనిపిస్తుందో. నిజం చెప్పాలంటే,  తనని చూసినప్పుడు నాకు గుర్తొచ్చింది 'అన్వేషణ ' సినిమాలోని 'కీరవాణి ' పాట. అలా చూస్తూ  ఉండిపోతే, ఏదో మతి స్థిమితం లేని వాడికి నోటి పక్షవాతం వచ్చిన మొహం లా వుంటుందని 'హలో ' అని నా పేరు చెప్పి మాటల్లో పడ్డా. తను అప్పుడు నాతో ఏం మాట్లాడింది అని అడక్కండి. తన మొహం చూస్తూ వుంటే చాలని, ఏదో కొన్ని అసంబద్ధమైన డబ్బా కొట్టుడు కొట్టుంటాను. అదీ వచ్చీ రాని భాషతో. అన్నట్టు తను తెలుగమ్మాయి కాదు. నాకు అప్పట్లో వాళ్ళ భాష తెలీదు. ఇంగ్లీషు, వాళ్ళ భాష కలిపి ఒక కొత్త వ్యాకరణం తయారు చేసి మాట్లాడా. ఏమర్థమయ్యిందో ఏమోగాని, కొంచెం సేపు మాట్లాడి, మళ్ళీ కలుద్దామని వెళ్ళిపోయింది.

రోజులు గడుస్తున్నాయి. అప్పటికీ తన మీద నాకు ఎలాంటి ఫీలింగులు లేవు. ఏదో ఒక అందమైన అమ్మాయిని చూస్తే, ఆ వయస్సు లో కలిగే ఆకర్షణ. అంతే. పైగా ఇంకా చాలా మంది ఫ్రెండ్సయ్యారు. అందులో కూడా మిగతా అమ్మాయిలు వున్నారు. కాబట్టి, చనువుగా మాట్లాడడానికి మల్టిపుల్ ఛాయిసుగా చాలానే వున్నారు. నేను, తను, ఇంకా కొందరం ఫ్రెండ్సు ఒక బ్యాచిలా తిరిగే వాళ్ళం. నాకు నేషనల్ పరీక్ష రాసి ర్యాంకు వచ్చింది కాబట్టి నాకు ఫ్రీ హాస్టలు ఇచ్చారు. తను లేడీస్ హాస్టల్లో వుండేది. అప్పుడప్పుడూ  కలుస్తూ వుండే వాళ్ళం. ఆ రోజులు ఎంత బాగుండేవో. నేను తనతో తిరగడం చూసి, మా ఫ్రెండ్సు నన్ను ఆటపట్టించేవారు, ఏంటి తన కోసం ఎదురు చూస్తున్నావా అని. నేను (అసహ్యంగా) కొంచెం సిగ్గు పడితే, తను నవ్వేది. ఆ అందమైన నవ్వు ఇప్పటికీ కళ్ళ ముందు కనపడుతుంది. అప్పటికీ ఏమీ లేదు మా ఇద్దరి మధ్య..బహుశా శతకోటి లింగాల్లో బోడిలింగం గాడి లా అనిపించానేమో...అర్థం కాలేదా?

మీకు తెలిసే వుంటుంది..ఎక్కడైనా ఒక అందమైన అమ్మాయి కనపడితే, బెల్లం చుట్టూ ఈగల్లా అబ్బాయిలు ముసురుకుంటారని. తనని కలవడానికి నాకు తెలిసిన, తెలియని, తెలవకూడని  అబ్బాయిలు వెంటపడేవారు. తను వాళ్ళతో కలిసేది మామూలుగా. మా బ్యాచిలో వున్న మిగతా ఫ్రెండ్స్ ద్వారా తెలిసిందేమిటంటే, వాళ్ళందరూ తనని ఇష్టపడుతున్నారని. తను మాత్రం ఎవ్వరి మీదా ఇంటరెస్టు చూపించలేదు. వాళ్ళందరినీ కేవలం ఫ్రెండ్స్ లాగే చూస్తున్నదంటా. నా మెదడు ఈ కాంపిటీషను చూసి ట్రయ్ చెయ్యాలన్న ఆలోచన కూడా దరిదాపుల్లోకి రానియ్యలేదు. నాకు సంబంధించినంత వరకు, తను అందని ద్రాక్ష పండు (ఆపిల్ పండు అంటే కరెక్టేమో?). పైగా నేను కూడా నా మొహం లెవెల్ కి సరిపడే ఇంకో దారి చూసుకునే ప్రయత్నాల్లో వున్నా. కాని, నేపథ్యంలో ఒక చిన్న, అతి చిన్న రొద. కాని దాన్ని నొక్కి పడేశా.



నాకు, తన వెంట ఇంత మంది అబ్బాయిలు వెంటపడటం నచ్చల. అసూయ కాదు గాని, అనవసరం అనిపించింది. ఇక్కడే కొంచెం కాలింది. ఎవరూ ఇష్టం లేకపోతే, మరి వాళ్ళకి చెప్పేయొచ్చు కదా ఇంటరెస్టు లేదని? ఊరికే తిప్పించుకోవడం ఎందుకు? వాళ్ళతో ఆటలాడటం ఎందుకు?  అంటే తన వెంట ఎంత మంది తిరుగుతున్నారో అని చూపించుకోవడానికా? అప్పుడప్పుడూ నన్ను కలుస్తూనే వున్నా, నేనెప్పుడు చూసినా ఎవడో ఒకడు సెక్యూరిటి గార్డు గా, ఒక ఉపగ్రహం లా తిరుగుతూనే వుండేవాడు. తన మీదున్న భావం కొంచెం సడలింది. ఎంతో ఊహించికున్న నాకు, ఈ విధానం నచ్చలేదు.  మరి మనం ఊహించికునే లాగే అందరూ వుండాలి కదా? లేకపోతే ఎలాంటి వాళ్ళైన దిగదుడుపే. అలాంటి మహత్తరమైన అలోచనలు వచ్చాయి కాబట్టి, రెండు సంవత్సరాలు వేస్టు చేసుకున్నా.  రెండు సంవత్సారాల చదువు పూర్తయ్యేంతవరకు అంటీ, అంటన్నట్టు గానే వున్నా తనతో. మరి తననెందుకు డైరెక్టుగా అడగలేదు, అని మీరు అడగచ్చు. నేను అడిగి, "నీ పని నువ్వు చూసుకో" అనంటే, అసలే లేని పరువు కూడా పోతుంది. అంటే, కలవడం, తిరగడం మామూలేగాని ఇంతకు ముందు లాంటి అమోఘమైన అభిప్రాయం ఏమీ లేదు. జస్ట్ ఫ్రెండ్స్ ....అంతే .....అంతే .......అంతేనా?

చదువు పూర్తయిన తరువాత, ఇంక హాస్టల్లో ఎందుకు వుండనిస్తారు? ఇంటికి తిరిగొచ్చా. ఈ లోపల అమెరికాకు పై చదువుల కోసం ప్రిపరేషను. మా ఇంట్లో వుండి ప్రిపరేషను చేసుకోకుండా, మళ్ళీ ఆ ఊరెళ్దామని తయారయ్యా. మధ్యలో ఈ దురదెందుకు అంటారా? నాకు ఇప్పటికీ వున్న ఫ్రెండ్స్ ఎవరంటే, ఆ ఊళ్ళో పరిచయమయ్యిన వాళ్ళే. అంత బాగా కుదిరింది. సరే, నాలానే కొంత మంది ఫ్రెండ్స్ కూడా అమెరికా పరీక్షలకి తయారవ్వాలనుకొన్నారు. మేమందరం ఒక రూము తీసుకొన్నాము, మా యూనివర్సిటీ దగ్గర్లోనే.  ఒక సంవత్సరం అక్కడే వుండి చదివాము.  మా ఫ్రెండ్స్ లో చాలా మందికి అమెరికాలో సీటు వచ్చింది, నాకు వచ్చింది కాని వెళ్ళలేకపోయా. ఏదో వీసా ప్రాబ్లెం.  ఇంక వేరే ఊళ్ళో వుండి వెలగబెట్టడం ఏమీ లేదని మళ్ళీ ఇంటికి తిరిగి వచ్చి, మా బిజినెస్సు లో చేరా.

ఆ అమెరికా ప్రయాణం బెడిసికొట్టిన తరువాత అసలు కథ మొదలయ్యింది. అప్పుడప్పుడూ తనకి ఫోను చేస్తూ వుండేవాడిని. తను కూడా ఏదో ఉద్యోగం చేస్తోంది. బిజినెస్సు పని మీద (లేదా వంకతో) మా యూనివర్సిటీ ఉన్న ఊరు వెళ్ళేవాడిని. తనని కలిసే వాడిని. అలా మళ్ళీ, మళ్ళీ కలవడం తో పరిచయం బలపడింది. నాకు కొన్ని విషయాలు తెలిసాయి. నేననుకున్నట్టు తనెవ్వరినీ తిప్పించుకోలేదు. తను వాళ్ళకి డైరెక్టు గా ఇంటరెస్టు లేదని చెప్పేసింది. ఇంక తనని వదులుకోలేక, కనీసం చూడచ్చని, తనతో ఎంతో కొంత సమయం గడిపితే అదే మహా భాగ్యమని వాళ్ళే తనని బంక లాగా పట్టుకొని తిరిగే వాళ్ళట. వాళ్ళ గోల భరించలేక, కొన్ని సార్లు బయటకే వచ్చేది కాదట. కొన్ని సార్లు తన ఫ్రెండ్సుతో తను లేనని చెప్పించేదట..అయినా ఆ ఉపగ్రహాలు తిరిగేవట.

ఇది తెలిసి, నేను ఎంత ఎదవనో అర్థం అయ్యింది. తనతో, తన గురుంచి ఏమనుకున్నానో చెప్పా. ఇద్దరం హాయిగా నవ్వుకున్నాము. ఇప్పుడు ఓపెన్‌గా మాట్లాడుకున్నాము...యూనివర్సిటీ లో ఉన్నప్పుడు నేను ఇంకో అమ్మాయిల్తో ప్రయత్నించిన దీనమైన, నికృష్టమైన ప్రేమ కథలు చెప్పాను. తను పగలబడి నవ్వింది. తన అందమైన నవ్వు చూసి, అలా చూస్తూనే ఉండిపోవాలనిపించేది. ఎంత హాయిగా వుందో..దాని కోసం ఇంకా ఏవో కుళ్ళు జోకులు వేయకుండా, ఏదైనా కొత్తగా ఆలోచించి, మళ్ళీ నవ్వించేవాడిని. ఎందుకు చేస్తున్నా ఇవన్నీ? తనని నవ్విస్తే నాకేంటి? తను చాలా బాగుంటుంది నవ్వితే. బాగుంటే? తరువాత? ...తెలీదు......తెలీదా? తెలిస్తే ఏమవుతుందోనని భయమా?

...గందరగోళం. కాని ఎక్కడో తేడా కనిపించింది. ఈ గందరగోళం లో నేను ఒంటరి కాదు. ఇద్దరమూ ఉన్నాము. అంటే తను కూడా? ఛా..లేదు..తనెక్కడ, నేనెక్కడ. నాలాంటి వాళ్ళను ఎంతమందినో చూసుంటుంది..నేను చేస్తున్నది నాకేమాత్రం అర్థం కాకపోయినా, ఇలాంటి ప్రయత్నాలెన్నో చూసున్న తనకి ఏదో అర్థం అయ్యే వుంటుంది...అందరి లాగే నన్ను కూడా స్నేహితుడి లాగే..పైగా నేను మళ్ళీ అమెరికా ప్రయత్నాలు మొదలు పెట్టా...మరి తనో? తన దారి తను చూసుకుంటుంది..

మళ్ళీ ఒకసారి ఒక కెఫే లో కలిసాము. కొద్ది సేపు అదీ, ఇదీ మాట్లాడాక చెప్పింది, తనకి పెళ్ళి చూపులు చూస్తున్నారట ...కిరసనాయిలు తాగిన మొహం ఫీలింగు నాది...నా వంకే సూటీగా చూస్తున్న తను మొహం తేడాగుందేంటని అడిగింది. కొంచెం తేరుకొని, తేడా మొహమే నాది అని జోకబోయాను. తన సమ్మోహమైన కళ్ళ నుండి సూటి చూపులు బాణాల్లా గుచ్చుకుంటున్నాయి. తను పరీక్షగా నా వైపే చూస్తోంది...నా మొహ కవళికలు ఎంత దాచినా తెలిస్తున్నదేమో, తనే అంది "ఏంటి....విచారంగా వున్నావ్?"...చప్పున తలెత్తి చూశా తన వైపు...ఆ కళ్ళు నన్ను ఇంకా చూస్తున్నాయి.. తను తెలిసి చేస్తోందా, తెలియక నా? ఇంకేం మాట్లాడాలి..తేరుకొని ఆల్ ద బెస్ట్ అని చెప్పి సెలవు తీసుకొన్నా. కొన్ని రోజుల తరువాత తెలిసింది, పెళ్ళి చూపుల అబ్బాయి వాళ్ళు పిల్ల నచ్చిందని చెప్పారట (ఎందుకు నచ్చదు?) తరువాత కార్యక్రమాలు మొదలెట్టాలి. ఇంక అయిపోయింది. నేను కూడా మిగతావాళ్ళలాగే తిరగడమే తప్ప, అంతకంటే ముందుకు వెళ్ళే ధైర్యం లేదు...తెలుసుగా శతకోటి లింగాల్లో....సరే, సరే...తనకు చెప్పక పోవడమే మంచిది..ఏం చెప్తావు?

ఏం చెప్తానా? తను నా పక్కన ప్రతి రోజు...కాదు, కాదు ప్రతీ క్షణం వుండాలి..తనని చూస్తూ వుండాలి, తనని గట్టిగా హత్తుకొని, వదలకుండా వుండాలి...తన మోహనమైన నవ్వు కోసం, నవ్వించడానికి ప్రయత్నించి, విఫలమైతే, ఆ విఫలమైన నా దీనావస్థ చూసి, తను ఇంకా నవ్వాలి. కేవలం తన గొంతు వినడం కోసం తనతో మాట్లాడాలి, పోట్లాడాలి... మా ఆలోచనలు ఎంత దగ్గరిగా ఉన్నాయో, అంతే దగ్గరగా మేము కూడా వుండాలి. తెలివి, అద్భుత సౌందర్యం, ఉత్తమ ప్రవర్తన ఉన్న తను నా ప్రియురాలిగా---

అప్పుడు చెప్పలేకపోయాను....చెప్పే ధైర్యం లేదు...చెప్తే తనేమనుకుంటుంది? నేను కూడా తన చుట్టూ తిరిగే ఒక ఈగనేనా? .....కొంత కాలానికి నేను అమెరికా వచ్చేశాను.

★★★★★★★★ ★★★★★★★★ ★★★★★★★★

"ఏం చేస్తున్నారు?" మా రూములో కూర్చుని, ఫోటోలు చూస్తున్న నన్ను అడిగింది మా ఆవిడ బట్టలు సర్దుతూ.

"ఫోటోలు చూస్తున్నా"

"మళ్ళీ పాత ఫోటోలేనా?"

తలూపి నెమ్మదిగా నిట్టూర్చి అన్నా "నాకొక గర్ల్ ఫ్రెండు ఉండేదని చెప్పాను కదా? తనని ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నా..తనను బాగా మిస్సవుతున్నా"

మా ఆవిడ నా దగ్గరికొచ్చి, నా చేతిలో ఉన్న ఫోటో చూసి "అప్పట్లో నేనే మీకు ప్రపోజ్ చెయ్యకపోతే, పెళ్ళి చేసుకోకుండా ఇలానే ఫోటో చూస్తూ గడిపేసేవారా? ఎంత సేపని నా ఫోటో చూస్తారు?" అని నవ్వింది.

అదే అందమైన నవ్వు, అదే తియ్యని స్వరం. తన వైపు చూస్తూ అన్నా "ఇప్పుడు ఫోటో అక్కర్లేదు"

(తన పెళ్ళి చూపుల నుంచి మా పెళ్ళి వరకు ఏం జరిగిందంటారా? అది వేరే కథ..ఇంకెప్పుడైనా కలిసినప్పుడు చెప్పుకుందాము)

# Our Proud Sponsors

UNIFY Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

## Unify Solutions, Inc.

4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# సంక్రాంతి ఎప్పుడు ?

**- రవి కొప్పరపు**

ఈ ప్రశ్న మీరు యే సంవత్సరంలో, లేదా ఏ కాలంలో అడిగారో దాన్ని బట్టి సమాధానం వుంటుంది.

మకర సంక్రాంతి రోజు సూర్యుడిని అరాధించే పవిత్ర దినంగా మనం భావిస్తాం. ఈ సంవత్సరం జనవరి 14 మకర సంక్రాంతి. నిజానికి సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వున్నాయి. 'సంక్రమణం' అంటే మార్పు (transition). సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశి కి ప్రతి నెలా, 12 నెలలూ 'సంక్రమిస్తూనే ' ఉన్నాడు. మరి మనం మకర సంక్రాంతి నే (సూర్యుడు మకర రాశి లోకి వచ్చినప్పుడు) ఎందుకు పండగ చేసుకుంటున్నాం? ఏ జూలై నో (కర్కాటక సంక్రాంతి), మార్చిలోనో (మీన సంక్రాంతి) ఎందుకు చేసుకోవట్లేదు?

ఎందుకంటే, వేల సంవత్సారల క్రితం, దాదాపు 1,700 సంవత్సారాల క్రితం, మకర సంక్రాంతి డిసెంబరు 22 లేదా 21 తారీఖున వచ్చేది. వస్తే? దానికీ, సంక్రాంతి కి సంబంధం ఏమిటీ? మీలో కొంత మందికి తెలిసే వుంటుంది, డిసెంబరు 22 లేదా 21 సంవత్సరంలో ఆ రోజు వెలుతురు అన్ని రోజులకంటే తక్కువగా వుంటుంది. మనకు సూర్యుడు ఆకాశంలో, మిగతా అన్ని రోజులకంటే చాలా కిందుగా కనిపిస్తాడు. భూమి సూర్యుడి చుట్టూ అలా వంగి వుంటుంది మరి అప్పుడు. ..తెలుగు లేదా మన భారతీయ భాషల్లో 'ఆయనం ' అంటాము. ఈ పాటికి మీరు ఊహించే వుంటారు. కొంతమంది మకర సంక్రాంతిని 'ఉత్తరాయణం ' గా భావిస్తారు.. అంటే ఆ రోజు నుంచి సూర్యుడు 'ఉత్తర ' దిశగా (అంటే ఆకాశంలో పై పైకి) రావడం మొదలు పెడతాడు కాబట్టి 'ఉత్తరాయణం '.

(ఈ పదం వరాహమిహురుడు 'సూర్య సిద్ధాంతం ' అనే గ్రంధంలో రాశారు. 500 A.D ఆ కాలంలో. అప్పట్నుండి మొదలయ్యింది ఉత్తరాయణం ఉపయోగం. భీష్మ పితామహుడు తన తనువు చాలించి, స్వర్గానికి వెళ్ళడానికి ఉత్తరాయణం నే ఎన్నుకున్నారు. దీన్ని బట్టి, మహాభారతం రాసింది 500 A.D అప్పడైనా అవ్వాలి, లేదా మహాభారతానికి మార్పులు ఆ కాలంలో చేసుంటారు).

మరి దీనికి, సంక్రాంతి పండక్కి లింకేమిటి? 1,700 సంవత్సారాల క్రితం, మన పూర్వీకులు డిసెంబరు 22 నుండి సూర్యుడు ఆకాశంలో పై పైకి క్రమంగా రావడం గమనించారు. అంటే ఆ రోజు నుంచి పొద్దున వెలుతురు ఎక్కువగా రావడం మొదలవుతుంది. అదే సమయంలో, అప్పట్లో సూర్యుడు డిసెంబర్లో మకర రాశి లోకి ప్రవేశించేవాడు. ఆ పెరిగే వెలుతురు అంటే పంట పొలాలు వేసుకొనే టైము వచ్చిందన్నమాట. ఆ సంతోష సమయాన్ని పండగలా జరుపుకోవాలనుకున్నారు. అందుకే 'మకర సంక్రాంతి ' లేదా ఉత్తరాయణం.

మీరు గమనించే వుంటారు, ఇప్పుడు ఉత్తరాయణం (అంటే సంవత్సరంలో వెలుతురు తక్కువుగా వుండే రోజు, డిసెంబరు 22), మకర సంక్రాంతి (అంటే జనవరి 13/14) ఒకే రోజు లేవు. ఎందుకంటే, భూమి 'ఆయనాంశం ' (ప్రిచెస్సిఒన్) చేస్తోంది. అంటే, భూమి తన చుట్టూ తాను తిరిగే అక్షం మెల్లగా మారిపోతోంది.

మీరు ఒక తిరిగే బొంగరం ఊహించుకోండి (ఈ కాలం పిల్లలకి బొంగరం అంటే తెలీదు...ఖర్మ ఖర్మ) అది తన చుట్టూ తాను రివ్వున తిరుగడమే కాకుండా, మెల్లగా వంగి వంగి కూడా తిరుగుతూ వుంటుంది..భూమి చేస్తున్నది కూడా అదే...అంటే మనం ఒక గుండ్రంగా వుండే "తిరిగే బొంగరం" మీద ఉన్నామన్నమాట.

దీని మూలంగా చాలా చిత్ర, విచిత్ర పరిస్థితులు వస్తాయి. 1,700 సంవత్సరాల క్రితం, చలి కాలంలో (డిసెంబర్లో) సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించాడు. ప్రతి 70 సంవత్సరాలు సూర్యుడు ఒకొక్క రోజు ముందుకు జరుగుతూ వుంటాడు మకర రాశిలోకి ప్రవేశించడానికి. అందుకే ఈ 1,700 సంవత్సరాలలో ముందుకు జరిగి, జరిగి ఇప్పుడు జనవరి లో (చలి కాలంలోనే) మకర రాశి లోకి వచ్చాడు...మరి మున్ముందు?

అలా ప్రతి 70 సంవత్సరాలు ఒకొక్క రోజు సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించడానికి జరుగుతూనే వుంటాడు....ఇంకో 1,700 సంవత్సారాల తరువాత, మన వారసులు మకర సంక్రాంతిని ఫిబ్రవరి 7 లేదా 8 న జరుపుకుంటారు...ఇంకా దారుణం...మీరు ఇంకో 5,000 సంవత్సారలు ముందు వెళితే సంక్రాంతిని ఏప్రిల్ లో, దాదాపు ఎండాకాలంలో జరుపుకుంటాం !! అప్పుడసలు ఉత్తరాయణానికి అర్థం వుంటుందా?

కాబట్టి, మన పూర్వీకులు ఏ ఉద్దేశ్యంతో సంక్రాంతి ని మొదలు పెట్టారో (పెరిగే వెలుతురు), ఆ కారణం ఎప్పుడో పోయింది. ఇంకా పోతూనే వుంటుంది. కాకపోతే మన పూర్వీకులు ఒక మంచి పని చేశారు. దాన్ని ఒక పండగలా మార్చి, అందరూ కలిసి జరుపుకునేట్టు, పిల్లలూ కోలాహలంగా పరిగెత్తి సందడి చేస్తూ, అద్భుతమైన వంటకాలు చేస్తూ, తింటూ, బంధువులతో, స్నేహితులతో హాయిగా నవ్వుతూ, నవ్విస్తూ ఇప్పటికీ ఆ సంప్రదాయాన్ని మనకు మిగిలేట్టు చేసారు.

సూర్యుడు, భూమి మారుతూనే వున్నా ఆ పండగ ఉద్దేశ్యం ఇలానే ఇంకో వేల సంవత్సరాలు మిగలాలని కోరుతూ, మీ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

# మరో తరం

- రాజశేఖర్ చెరుకూరి



సాయంత్రం ఆఫీసు అయిపోగానే రైల్వే స్టేషన్ కి వెళ్ళి రాజమండ్రి నుండి వచ్చిన తల్లిని రిసీవ్ చేసుకుని కారులో కూర్చుంది దీప్తి. ఇంటికి వెళ్ళే దారిలో ఎల్.కే.జీ చదువుతున్న కూతురు సరయుని స్కూలు స్టడీ అవర్ నుండి పికప్ చేసుకుని అందరూ ఇంటికి బయల్దేరారు.

చాలా రోజుల తరువాత వచ్చిన అమ్మమ్మని చూడగానే ఉత్సాహం వచ్చేసింది సరయుకి. "అమ్మమ్మా..ఈసారి నువ్వు ఇక్కడే ఉండిపోవాలి..పోయిన సారి లాగా వెంటనే వెళ్ళిపోవడానికి వీల్లేదు" అంది ముద్దు ముద్దు మాటలతో సరయు. మనవరాలి మాటలకు ఏమి చెప్పాలో తెలియక నవ్వుతూ దగ్గరికి తీసుకుంది శకుంతలమ్మ. ఒక పక్క సరయుని తిండి లేనట్లు పీక్కుపోయిన ముఖంతో ఉన్న మనవరాలిని చూసి బాధపడినా పైకి కనపడకుండా మనవరాలితో ముచ్చట్లు చెప్పడం ప్రారంభించింది.

ఇంటికి రాగానే సరయు స్నానం చేసి అన్నం తిని పక్కనే ఉన్న అమ్మమ్మతో నాలుగు కబుర్లు చెబుతూనే నిద్రలోకి జారుకుంది.

"మనం కూడా భోజనం చేద్దాం రా అమ్మ.." అన్న దీప్తి మాటలతో డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చింది శకుంతలమ్మ.

అవును అబ్బాయి ఇంకా రాలేదా? ఎనిమిది అవుతుంది కదా.. అంది శకుంతలమ్మ ఆరాగా. " ఆయనకి సెకండ్ షిఫ్ట్ అమ్మా. మధ్యాహ్నం రెండు నుండి రాత్రి పదకొండు దాకా. ఇంటికి వచ్చే సరికి రాత్రి పన్నెండు అవుతుంది " అంది దీప్తి.

"మరి అప్పటి దాకా నువ్వు మేలుకుని ఉంటావా రోజూ?" అంది శకుంతలమ్మ. అప్పటి దాకా మేలుకుని ఉంటే ఇంక పొద్దున్నే ఆఫీసుకి వెళ్ళినట్టే. నేను 10 గంటల కల్లా పడుకుంటాను అంది దీప్తి.

మరి అబ్బాయికి భోజనం? ఆశ్చర్యంగా అడుగుతుంది శకుంతలమ్మ.

"రాత్రి చాలా వరకూ ఆఫీసు కాంటీన్లోనే తినేస్తారు. పొద్దున్నే నేను సరయు కి, నాకు లంచ్ పాక్ చేసుకుని ఆయనకి కూడా వండి వెళతాను." అంది దీప్తి.

"ఏడ్చినట్లు ఉంది. ఇంక మీరు కలిసి భోజనం చేసేది ఎప్పుడు? కలిసి..కాపురం చేసేది ఎప్పుడు?" మొహమాటం లేకుండా అడిగింది శకుంతలమ్మ.

"అమ్మా..హాయిగా తినడానికి, పడుకోవడానికే టైం లేదు. ఇంక మిగిలిన వాటి గురించి ఆలోచించే తీరిక ఎక్కడుంది? అయినా మేము బాగానే ఉన్నాము. నువ్వు అనవసరంగా వర్రీ అవకు" అంది దీప్తి.

బాగుండటానికి అర్ధం కూడా కాలంతో పాటు కుంచించుకు పోతుందని అర్ధం అవుతుంది శకుంతలమ్మకి.

"ఇంటి దగ్గర విశేషాలు చెప్పు. నాన్న ఎలా ఉన్నారు? నాన్నని కూడా తీసుకు రావల్సింది కదా.." అంది దీప్తి.

"మీ నాన్న గురించి తెలిసిందేగా ! ఆ ఊరు వదిలి రారు. కూతురి ఇంట్లో ఉండటం మర్యాద కాదు అంటారు. మీవేమో ఇక్కడ బిజీ జీవితాలు. అయినా మీ నాన్న ఉంటే నేను చెప్పాలనుకునే నాలుగు మాటలు కూడా చెప్పలేను" అంది శకుంతలమ్మ.

"ఏమి చెప్పాలనుకుంటున్నావు ఇంతకీ? " తల్లి మాటలు విని అర్థం కాక అడిగింది దీప్తి.

సరయు కి తోడు కావాలి కదమ్మా దీప్తి.. నువ్వూ, మీ ఆయన పగలంతా ఉద్యోగాలతో బిజీ గా ఉంటారు, సాయంత్రం స్కూలు నుండి రాగానే సరయుకి ట్యూషను, ఆ తర్వాత అలసిపోయి రాగానే భోజనం చేసి నిద్ర పోవడం. ఈ మధ్య శని ఆది వారాలు కూడా ఎప్పుడు ఫోన్ చేసినా మీరు లాప్‌టాపులు ముందర వేసుకుని ఆఫీసు గోలతోనే జీవిస్తున్నారు. ఇంక సరయు తో మీకు ఆడుకునే టైం అయినా లేదు. అది ఎప్పుడు ఫోన్లో అడిగినా టాబ్లెట్ తో ఆడుకుంటున్నాననో, టీ.వీ చూస్తున్నాననో చెప్తుంటుంది పాపం. కనీసం దానికి తోడు కోసం అయినా ఒక చిట్టి చెల్లెలో, తమ్ముడి గురించో ఆలోచించు..సున్నితంగా చెప్పడానికి ప్రయత్నిస్తుంది శకుంతలమ్మ.

పోనీ నేను ఒకసారి అబ్బాయితో మాట్లాడమంటావా? అంది శకుంతలమ్మ మెల్లగా..

"అమ్మా...ఇది నా జీవితం. నాకు ఏది కావాలో వద్దో నేను చూసుకోలేనంత చిన్న దాన్ని కాదు. దయచేసి ఇంక ఆ విషయం వదిలెయ్యి. " అంది దీప్తి.

"అది కాదమ్మా.." ఇంకా ఏదో చెప్పబోతున్న తల్లితో.. "అమ్మా! సరయు ని చూసుకోవడానికే తీరిక లేదు. ఇంక ఇంకొకర్ని కని వాళ్ళని పెంచే బాధ్యత మోయడం మాకు కష్టం. దాని వల్ల సరయు కూడా ఇబ్బంది పడుతుంది. ఇంక దీని గురించి ఆలోచించకుండా పడుకో. రేపు మాట్లాడుకుందాం.". అంది దీప్తి తల్లికి బెడ్ రూం దారి చూపిస్తూ.

శకుంతలమ్మ పడుకుని ఆలోచిస్తుంది. కూతురి మాటలు శకుంతలమ్మని ఎక్కడికో తీసుకెళ్ళాయి. తను చేసిన తప్పే ఇప్పుడు తన కూతురు కూడా చేస్తుంది అని అర్థం అవుతుంది. తను కూడా తన భర్తకు ఏమాత్రం తీసిపోకూడదు అని ప్రైవేటు ఉద్యోగంలో చేరి మరింత ఎదగాలి అనే తాపత్రయంలో దీప్తి తరువాత ఇంకొకరిని కనే ఆలోచనే పెట్టుకోలేదు. తన భర్త ఎంత మొత్తుకున్నా ససేమిరా అంది. దానికి తన తరఫున ఎన్నో కారణాలు ఉన్నాయి. తన చిన్నతనంలో తల్లిని పట్టించుకోని తండ్రి, నలుగురు కూతుళ్ళతో తన తల్లి పడిన కష్టం..ఇలా ఎన్నో విషయాలు తనకి కసి రగిల్చాయి.

వృత్తి జీవితంలో పడి వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇవ్వకుండా తను ముందుకు సాగింది. ఆ ప్రభావం దీప్తి మీద చాలా ఉంది. దీప్తి కూడా చిన్నప్పటి నుండే ఒంటరిగా పెరగడం అలవాటు పడింది. తల్లే తనకు రోల్ మోడెల్. తల్లిలా పెద్ద ఉద్యోగం చెయ్యాలి అని అనుకునేది. శకుంతలమ్మ ఆ తరువాత కాలంలో తన తప్పు గ్రహించినా అప్పటికే సమయం మించిపోయింది. తన తాలూకు భావాలు దీప్తిలో కూడా బలంగా నాటుకున్నాయి. పక్క పిల్లలతో అంతగా కలవలేక పోవడం, అందరిలోకి తనే పై చేయి కావాలనుకునే తత్వం అన్నీ వంటబట్టాయి. చివరికి అర్థం చేసుకోలేని ఆడపడుచులు, అత్తా మామలు దొరికితే దీప్తి కి ఎటువంటి కష్టాలు వస్తాయో అని భయపడి తల్లిదండ్రులు లేని, తోడబుట్టిన వారు అమెరికాలో ఉన్న అబ్బాయిని అల్లుడిగా చేసుకున్నారు.

ఇవన్నీ ఆలోచిస్తూ నిద్రలోకి జారుకుంది శకుంతలమ్మ.

మర్నాడు శుక్రవారం కావడంతో పొద్దున్నే తయారవుతున్న దీప్తికి సాయం చేసి మనవరాలికి టిఫిన్ తినిపించింది.

"సాయంత్రం కలుస్తానమ్మా.." అంటూ కూతురిని స్కూల్ లో డ్రాప్ చేసి ఆఫీసుకు వెళ్ళడానికి కారులో వెళ్ళిపోయింది దీప్తి.

కాసేపటికి అల్లుడు నిద్ర లేచాడు. హాల్లోకి వస్తూనే "బాగున్నారా అత్తయ్య గారు, టిఫిన్ చేశారా..సారీ రాత్రి లేట్ అవడంతో మిమ్మల్ని పలకరించలేక పోయాను" అన్నాడు.

అదేమీ ఫర్లేదు బాబు.. నువ్వు ఎలా ఉన్నావు అని అడుగుతూ... ఫ్రెషప్ అయి రా బాబు, టిఫిన్ పెడతాను అని అంది అల్లుడితో శకుంతలమ్మ.

అల్లుడికి టిఫిన్ వడ్డిస్తూ మెల్లగా రాత్రి దీప్తితో మాట్లాడిన టాపిక్ లేవదీసింది శకుంతలమ్మ, అల్లుడి అభిప్రాయం ఏమిటో తెలుసుకుందాం అనే ఉద్దేశంతో.

"నాకు కూడా సరయుకి తోడు ఉంటే బాగుండు అని ఉంది అత్తయ్య. కానీ దీప్తికి అంతగా ఇష్టం లేదు. అమ్మాయిలు ఉద్యోగం చెయ్యడం మంచిదే. కాదనను. కానీ ఉద్యోగం కంటే ముఖ్యమైనవి జీవితంలో ఉంటాయని దీప్తి గమనించడం లేదు. నేను చాలా సార్లు చెప్పి చూశాను కానీ కుదరలేదు. " అన్నాడు అభిలాష్.

శకుంతలమ్మకి మళ్ళీ తన జీవితం కూతురి విషయంలో కనపడుతుంది. తనకు జరిగినట్లే తన కూతురికి జరగకూడదు అని గట్టిగా అనుకుంది.

బాబు అభిలాష్, నువ్వు ఏమీ అనుకోనంటే ఒక్క మాట. మేము కూడా రాజమండ్రిలో ఒంటరిగానే ఉంటున్నాము. సరయుని కొన్ని రోజులు మేము తీసుకెళతాము. తనకి కూడా మేమంటే ఎంతో ప్రేమ. ఇప్పుడు రాజమండ్రిలో కూడా మంచి స్కూళ్ళు ఉన్నాయి. కాబట్టి మీరు భయపడాల్సిన పని లేదు. మీ ఇద్దరికీ కూడా కొంచెం తీరుబడి దొరుకుతుంది" అంది అల్లుడితో.

"నాకైనా, దీప్తి కైనా మీరే పెద్దలు కదా అత్తయ్య. కానీ దీప్తి అన్నింటి కంటే కెరీరే ముఖ్యంగా భావిస్తుంది. నలుగురితో కలిసి ఉండటం కంటే తన గురించే ఎక్కువగా ఆలోచిస్తుంది. రోజురోజుకీ పైకి ఎదగాలని కష్టపడుతుంది. నేను చెప్పబోతే తన కరీర్ కి ఆటంకం కలిగిస్తున్నాను అని ఫీల్ అవుతుంది. అలాగే తనతో పాటు నేను కూడా ఎదిగితేనే తనకి గౌరవం గా భావిస్తుంది. నన్ను కూడా నైట్ షిఫ్టులు చేసి తొందరగా మరిన్ని ప్రమోషన్లు కొట్టమని చెప్తుంది. అందుకే నాకు ఈ నైట్ డ్యూటీలు కూడా. నా గురించి నాకు బాధ లేదు కానీ సరయు గురించే నా చింత." చెప్పడం ముగించి మౌనంగా ఉన్నాడు అభిలాష్.

“ఈ విషయంలో నాది కూడా తప్పు ఉంది బాబు. తల్లిదండ్రుల ప్రభావం పిల్లల మీద ఎంతగా ఉంటుందో నాకు ఇప్పుడు అర్థం అవుతుంది. ఈ వ్యాధి ముందు తరాలకు పాకకుండా చూడాలి. ఈ విషయం అమ్మాయితో మాట్లాడి ఒప్పించే బాధ్యత నాది ...” అని మనసులో గట్టిగా అనుకుంది శకుంతలమ్మ.

సాయంత్రం ఆఫీసు నుండి దీప్తి రాగానే మళ్ళీ మొదలుపెట్టింది శకుంతలమ్మ. "నీకు పెళ్ళి అయిన దగ్గరి నుండి మేము కూడా ఎంతో ఒంటరితనం అనుభవిస్తున్నాం దీప్తి. ఈ వయసులో మేము ఇంతదూరం ఈ హైదరాబాదు వచ్చి ఉండలేము. సరయు కొన్ని రోజులు అక్కడ ఉంటే మా ఇద్దరితో మంచి కాలక్షేపం ఉంటుంది. మంచి స్కూలుకి పంపి చదువుకు ఏ లోటూ లేకుండా చూసుకునే బాధ్యత మాది. ఒక్క సంవత్సరం ఉంచి చూడు. నీకు నచ్చకపోతే నేను మళ్ళీ అడగను" ఇలా ఒకటికి నాలుగు సార్లు చెప్పి దీప్తి చేత "సరే" అనిపించింది శకుంతలమ్మ.

ఇంక అక్కడే ఉంటే కూతురి మనసు ఎక్కడ మార్చుకుంటుందో అని చెప్పి మర్నాడే మనవరాలిని తీసుకుని రాజమండ్రి వచ్చేసింది.

★ ★ ★

సరయుకి ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉంది. స్కూలు నుండి రాగానే ఇప్పుడు ట్యూషన్ కి వెళ్ళక్కర్లేదు. చుట్టుపక్కల ఉన్న తన ఈడు పిల్లలందరూ తన ఇంటికే వస్తున్నారు. అమ్మమ్మ, తాతయ్య సరయుతో పాటు మిగిలిన పిల్లలకు కూడా కథలు చెప్పడం, హోం వర్కు చేయించడం చేస్తున్నారు. అంతా సందడిగా ఉంది. ఇంక శని ఆది వారాల్లో అయితే ఆట పాటలతో సరయుకి తీరికే లేదు.

★ ★ ★

ఆఫీసు పనిలో బిజీగా ఉన్న దీప్తికి వాట్సాప్ మెసేజి వచ్చింది. ఎవరా అని చూస్తే తల్లి దగ్గరి నుండి. అది ఒక వీడియో మెసేజి. ఈ టైం లో తల్లి తనకి ఏమి పంపిందా అని కుతూహలంగా డౌన్‌లోడ్ చేసి చూడటం ప్రారంభించింది దీప్తి. ఆ వీడియోలో సరయు స్టేజి మీద ఉంది. ఏదో చిల్డ్రెన్స్ డే ప్రోగ్రాం లాగా ఉంది. సరయు ముందు మైక్ పెట్టారు. తన కూతురు ఏమి చెప్తుందా అని కుతూహలంగా వినసాగింది దీప్తి.

అందరికీ నమస్కారం. నా పేరు సరయు. మా అమ్మ పేరు దీప్తి. నాన్న పేరు అభిలాష్. అమ్మమ్మ పేరు శకుంతలమ్మ. తాతయ్య పేరు సుబ్బా రావు. నా ఫ్రెండ్స్ పేర్లు వాసంతి, శ్రీజ, అవినాష్, శ్రావ్య. నేను రోజూ ఎంతో సంతోషంగా ఉంటాను. ఎందుకంటే ఫస్టు ర్యాంకు రాకపోయినా మా ఇంట్లో ఏమీ అనరు. మా తాతయ్య "తప్పులు చేయకుండా ఎవరూ గొప్ప వారు కాలేరు" అని చెప్తారు. మా అమ్మమ్మ నాకు రోజూ కొత్త కొత్త కథలు చెప్తుంది. అందులో ఉన్న నీతి చెప్తుంది. ప్రతి నిముషం చదవడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే నేను పెద్దయ్యాక ఆడుకోవడానికి టైం ఉండదని మా అమ్మమ్మ చెప్తుంది. అలాగే అందరితో స్నేహం గా ఉంటే మన మనసు ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది, ఎవరితోనూ తగవులు ఉండవు అని కూడా చెప్పింది. అందుకే ఈ బాలల దినోత్సవం సందర్భంగా ఈ రోజు నుండి అందరూ కలిసి మెలిసి స్నేహంగా ఉండాలని కోరుకుంటున్నాను. జై హింద్.

సరయు ముద్దులొలికే మాటలకు, పరిణితికి అక్కడ అందరూ లేచి చప్పట్లు కొట్టడం కనిపించింది. దీప్తి కళ్ళ వెంట ఆనంద భాష్పాలు రాలాయి. తన కూతురిని ఇంత ఆనందంగా తను ఎప్పుడూ చూడలేదు. ఈ మాటలు తనకోసమే చెప్పిందా అనిపించింది.

★ ★ ★

ఆరు నెలలు గడిచాయి.

ట్రింగ్ ట్రింగ్ మని ప్రొద్దున్నే ఆరు గంటలకు ఫోన్ మోగుతోంది. ఈ వేళప్పుడు ఎవరబ్బా అనుకుంటూ ఫోన్ ఎత్తింది శకుంతలమ్మ. అవతల నుండి దీప్తి. ఏంటమ్మా దీప్తి "అంతా కుశలమేనా" అంది ఆదుర్దాగా శకుంతలమ్మ.

"లేదమ్మా ఒక వారం రోజులుగా అసలు బాగుండటం లేదు. నలతగా ఉంది" అంది దీప్తి
అయ్యో మరి డాక్టరు దగ్గరికి వెళ్ళావా? అంది శకుంతలమ్మ
వెళ్ళానమ్మా అంది దీప్తి
ఏమన్నారు? ఆందోళనగా అడుగుతుంది శకుంతలమ్మ.
"మీరు మళ్ళీ అమ్మమ్మ తాతయ్య కాబోతున్నారు" అంది దీప్తి తల్లి హడావిడికి నవ్వు ఆపుకుంటూ.
శకుంతలమ్మ కి తాను విన్నది అర్థం చేసుకోవడానికి కొన్ని క్షణాలు పట్టాయి.
నిజంగానా...చాలా సంతోషం అమ్మ. చల్లని మాట చెప్పావు. నేను సరయుని తీసుకుని రేపే వచ్చేస్తాను.. అంది శకుంతలమ్మ.
వద్దమ్మా, నేను, అభిలాష్ రేపే అక్కడికి వస్తున్నాము. ఒక వారం రోజులు అక్కడే ఉండి రెస్టు తీసుకుని వెళ్తాను.. అంది దీప్తి.
జాగ్రత్తగా రండమ్మా అని ఫోను పెట్టేయబోయింది శకుంతలమ్మ.
ఇంతలో "అమ్మా" అన్న కూతురి మాటలు విని "చెప్పమ్మా" అంది.
"థాంక్యూ అమ్మ" అంది దీప్తి.
కూతురు తనకి "థాంక్యూ" ఎందుకు చెప్తుందో అర్థం కాక "నువ్వు చెప్పాల్సింది అభిలాష్ కే పిచ్చి పిల్ల " అంది శకుంతలమ్మ.
తల్లి అమాయకత్వానికి మనసులోనే నవ్వుకుంటూ "ఉంటాను" అని ఫోను పెట్టేసింది దీప్తి.

"నువ్వు నాకు థాంక్యూ చెప్పావు కానీ నేను నీకు సారీ చెప్పాలమ్మా..చిన్నప్పటి నుండి ఉద్యోగమే సర్వస్వం అని నిన్ను చూసుకోవలసినంత ప్రేమగా నేను చూసుకోలేకపోయాను. నిన్ను అందరికీ దూరంగా పెంచి తప్పు చేశాను. దాని వల్ల నీకు తెలియకుండానే చాలా అన్యాయం చేశాను. ఇప్పుడు నీ కూతురికి ఆ ఇబ్బంది లేకుండా చేయగలనన్న నమ్మకం వచ్చింది.." మనసులో అనుకుంది శకుంతలమ్మ.

# అమెరికాలో గృహహింస



- బిందు తాడివాక

సునంద తల్లిదండ్రులు కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ ఒక్కగానొక్క కూతురిని అమెరికా సంబంధం..మంచి జీతగాడు అయిన అబ్బాయికి ఇచ్చి పెళ్ళి చేశారు. సునందకు పెద్దగా చదువు లేకపోయినా ఆస్తి బాగానే ఉండటంతో అమెరికా సంబంధం కుదిరింది. మొదట్లో బాగానే చూసుకున్న భర్త మెల్లగా తన అసలు రంగు బయట పెట్టాడు. విలాస జీవితానికి అలవాటు పడిన అతను పదే పదే ఇంటి నుండి డబ్బు తెమ్మని, సునంద పేరు మీద ఉన్న పొలం అమ్మి తనకు డబ్బు ఇమ్మని వత్తిడి తేవడం, కొట్టడం మొదలెట్టాడు.

★ ★ ★

శ్రావణి చదువుల సరస్వతి. పెద్దగా ఆస్తి పాస్తులు లేకపోయినా మంచి ఉద్యోగం ఉండటంతో అమెరికా సంబంధం ఖాయమైంది. పెళ్ళి అయి వారి అన్యోన్య జీవితానికి కానుకగా ఒక అమ్మాయి కూడా పుట్టింది. అయితే ఇప్పుడు భర్తకు శ్రావణి ఇంతకు ముందు లాగా అందంగా కనపడటం లేదు. ఆఫీసులో మరో మహిళతో సంబంధం పెట్టుకుని భార్యని ఆ అమ్మాయితో పోలుస్తూ తాగి వచ్చి చేయి చేసుకునే వరకూ వెళ్ళింది.

★ ★ ★

ఇలాంటి ఉదాహరణలు మీడియాలో మనం చూస్తూనే ఉంటాం. మరి ఆయా సందర్భాల్లో ఆ మగువల పరిస్థితి ఏమిటి? వారు ఈ ఆపదల నుండి తమను తాము ఎలా రక్షించుకోగలరు?

కన్న తల్లిదండ్రులను, తోడబుట్టినవారిని, బంధువులను, స్నేహితులను, అందరినీ వదిలి, కట్టుకున్న భర్తతో, కోటి ఆశలతో అమెరికా తరలి వస్తుంది తెలుగింటి ఆడపడుచు. ఆ కలలు చాలామందికి నిజమైతే, కొందరికి మాత్రం కన్నీళ్లవుతాయి. నమ్ముకుని వచ్చిన భర్త అర్థం చేసుకోకపోతుంటే, కాపురం కలతలమయమైతే, ఆ అతివ ఏం చెయ్యాలి? తన వాళ్లెవరూ లేని ఈ దేశంలో, బయటకు వెళ్లాలన్నా భర్త మీదే ఆధారపడవలసిన పరిస్థితులలో, ఆమె తనని తాను ఎలా సంరక్షించుకోవాలి?

భారతదేశంలో నివసించే మహిళలు సంసారంలో వత్తిడి ఎక్కువైతే, కాపురంలో కలతలు రేగితే, పుట్టింటికి వెళ్లి, కొద్ది రోజులుండి, సేదదీరి రావడం కద్దు. కానీ అమెరికాలో కాపురముండే మహిళలకు అది సాధ్యం కాదు. వారికి విశ్రాంతి దొరకదు. ఉద్యోగం లేని, కారు డ్రైవింగ్ రాని మహిళలు వీక్‌డేస్ లో మాట్లాడే మనుషుల్లేక, ఇంటి నాలుగ్గోడల మధ్యే నలిగి పోతారు. ఇదంతా మానసిక వత్తిడిని పెంచి, కాపురంలో కలతలు పెరగడానికి కారణమౌతుంది. చాలా సందర్భాలలో కారు డ్రైవింగ్ నేర్చుకోవడం, ఉద్యోగం తెచ్చుకోవడం, సగం సమస్యలను తీర్చేస్తాయి.

**Marriage Counselling:**

కొన్ని సందర్భాలలో కొంత సర్దుబాటు చేసుకుంటే కొన్ని కలతలు సర్దుమణగవచ్చు. స్నేహితులు, బంధువుల సలహాలను పాటించి, కాపురం మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నించవచ్చు. వేరొకరిని మార్చడంకంటే, మనం మారడం తేలిక. సంసారంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అన్నదానికంటే, ఇద్దరూ కలిసి ప్రశాంతంగా జీవించగల్గుతున్నారా లేదా అనేదే ముఖ్యం. ఒంటరి జీవితం అతి కష్టం. మళ్లీ పెళ్లి చేసుకున్నా, మళ్లీ సమస్యలు రావచ్చు. వేరే నిర్ణయం తీసుకునే ముందు కాపురం నిలుపుకోడానికి అన్ని విధాలా ప్రయత్నించడం అత్యవసరం. అమెరికాలో భారతీయ సంస్కృతి పట్ల అవగాహన ఉన్న భారతీయ Marriage Counsellors ను సంప్రదించవచ్చు. లేదా, ఇండియా Marriage Counsellors కు online లో డబ్బులు కట్టి, ఫోన్‌లో సలహా పొందవచ్చు.

**Domestic Violence Centers:**

భర్త నుంచి వేధింపులు ఎక్కువగా ఉన్న పక్షంలో, "Domestic Violence Center" ను సంప్రదించవచ్చు. "గృహహింస" (Domestic Violence) కు నిర్వచనం శారీరక హింస (Physical Abuse) మాత్రమే కాదు, మానసిక హింస (Emotional Abuse) కూడా. శారీరక హింస లేకపోయినా, భర్త మాటలతోనో, మరొక విధంగానో మానసికంగా హింసిస్తున్న పక్షంలో కూడా, Domestic Violence Center నుంచి రక్షణను, సహాయాన్నీ పొందవచ్చు.

అమెరికాలో దాదాపు ప్రతి Countyలో ఒక "Domestic Violence Center" ఉంటుంది. Google లో County పేరు, State పేరు ఇచ్చి, "Domestic Violence Center in <County> <State>" అని వెతికితే, బాధితురాలికి తనకు దగ్గరలో ఉన్న Domestic Violence Center వివరాలు, ఫోన్ నెంబరూ దొరుకుతాయి. లేదా, అమెరికాలో తెలుగువారి రక్షణకవచం TANA Website లో "TeamSquare (Helpline)->Help For Women" అనే link లో భారతీయ మహిళా స్వచ్ఛంద సంస్థల వివరాలున్నాయి. తెలుగువారుండే దాదాపు ప్రతి State లో, ఈ సంస్థలున్నాయి. అమెరికా సంస్థల కంటే భారతీయుల కోసం పని చేసే మహిళా సంస్థల వారు, మన సంస్కృతి, సంప్రదాయం, కుటుంబ వ్యవస్థల పట్ల ఎక్కువ అవగాహన కలిగి ఉంటారు. కాబట్టి భాషా సమస్యలున్న పక్షంలో భారతీయ సంస్థలను సంప్రదించడం మేలు.

**Helpline:**

ప్రతి Domestic Violence Center కీ ఒక helpline ఫోన్ నెంబర్ ఉంటుంది. బాధితురాలు తన భర్తకు తెలీకుండా ఈ నెంబరుకు ఫోన్ చెయ్యడం మంచిది. తెలిసిన పక్షంలో బాధితురాలి రక్షణకూ, మనశ్శాంతికీ మరింత విఘాతం కలగవచ్చు. రోజులో ఏ సమయంలోనైనా ఈ నెంబరుకు కాల్ చెయ్యవచ్చు. వారికి బాధితురాలు తన పేరు, వివరాలు చెప్పక్కర్లేదు. చెప్పినా కూడా వారు గోప్యంగా ఉంచుతారు. బాధితురాలు తన సమస్యేమిటో, తనకెటువంటి సహాయం కావాలో వారికి చెపితే సరిపోతుంది. వారామెకు కావల్సిన సమాచారమంతా తెలియజేస్తారు. ముఖ్యంగా బాధితురాలు పెద్ద అడుగు వెయ్యడానికి సిద్ధంగా లేకపోయినా, కౌన్సిలింగ్ కోసమైనా అభ్యర్ధించవచ్చు. భారతీయ సంస్థల హెల్ప్‌లైన్లకు ఏటా అనేక వందల మంది మహిళలు ఫోన్ చేసి, తమ బాధ పంచుకుని, సలహాలను పొందుతారు.

**Shelters:**

గృహహింస కారణంగా అత్యవసర పరిస్థితుల్లో బాధితురాలు ఇల్లు విడిచిపెట్టాల్సి వస్తే, తన పిల్లలతో సహా "Shelter" లో ఉండవచ్చు. "Shelter" ఒక ఇల్లు లాంటిది. అక్కడ ఒక నెల రోజులపాటు, బిడ్డలతో, ఇబ్బంది లేకుండా ఉండొచ్చు. "Shelter" అడ్రస్‌ను "Domestic Violence Center" అతి గోప్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా ఆమె partner (భర్త) కు ఈ అడ్రస్ తెలియదు.

**Protective Order:**

గృహ హింస కారణంగా బాధితురాలికి భర్త నుంచి రక్షణ అవసరమైన పక్షంలో, ఆమె "Protective Order" ఫైల్ చెయ్యవచ్చు. ఆమె తనకు దగ్గరలో ఉన్న Police Station ను సంప్రదిస్తే, వారు ఆమెకు వివరాలు తెలిపి సహాయం చేస్తారు. "Protective Order" కు అప్లై చేసిన తర్వాత, County "Distrci Court" లో hearing ఉంటుంది. జడ్జికి బాధితురాలు తన గోడు వెళ్లబుచ్చుకోవలిసి ఉంటుంది. ఆమె తన భర్త నుంచి రక్షణ ఎందుకు కోరుకుంటున్నదో విన్నమీదట, జడ్జి ఆమెకు "Protective Order" grant చేస్తారు. "Domestic Violence Center Legal Representatives" ఆమెకు ఈ protective order విధి విధానాల్లో సహాయం చేయగలుగుతారు.

"Protective Order" సాధారణంగా ఒక సంవత్సరానికి approve చేస్తారు. ఈ "Protective Order" కారణంగా బాధితురాలి భర్త ఇల్లు విడిచిపెట్టి వెళ్లాల్సి ఉంటుంది. బాధితురాలు తన పిల్లలతో సహా ఇంట్లోనే ఉండవచ్చు. కోర్టు భర్త చేత ఆమెకు "Emergency Family Maintenance" డాలర్లు ప్రతి నెలా ఇప్పిస్తుంది. కానీ, ఆమెకు ఉద్యోగం లేని పక్షంలో, చాలా సందర్భాలలో, ఈ డబ్బు ఇల్లు గడవడానికి సరిపోదు. పిల్లలు "Visitation Schedule" ప్రకారం తండ్రి దగ్గరికి వెళ్లి వస్తూ ఉంటారు.

**Free Legal Assistance:**

కోర్టు వ్యవహారాల్లో ఎప్పుడైనా మంచి లాయరు (Attorney) సలహా తప్పనిసరి. ఆర్ధికస్తోమత లేనివారికి అమెరికాలో "Free Legal Assistance" దొరుకుతుంది. ఈ వివరాలను "Domestic Violence Center" నుంచి పొందవచ్చు, లేదా కోర్టు నుంచీ పొందవచ్చు.

**911:**

హింస జరుగుతున్న సమయంలో, అత్యవసర పరిస్థితుల్లో, బాధితురాలు 911 కు కాల్ చేసినట్లైతే, పోలీసులు పది నిమిషాలలోపే వారి ఇంట్లో ఉంటారు. పరిస్థితిని సమీక్షించి, ఆమె భర్త ఆమెపై చెయ్యి చేసుకున్న విషయం నిర్ధారణ అయితే, క్రిమినల్ చార్జెస్ మీద అతనిని జైలుకి తీసుకువెళ్తారు. మరుసటి రోజు ఎవరైనా బెయిల్ ఇస్తే తప్ప విడిచిపెట్టరు. కొన్ని కేసుల్లో ఇటువంటి సందర్భాలలో, భర్త జైలు నుంచి విడుదలై మరుసటి రోజు ఇంటికి వచ్చిన తర్వాత, మరింత అవాంఛనీయ సంఘటన జరగవచ్చు. అందుకే పోలీసులు బాధితురాలికి Protective Order కు అప్లై చెయ్యమని గట్టి సలహా ఇస్తారు.

**ఆర్థిక సమస్య:**

గృహిణి అయిన బాధితురాలు భర్త నుంచి విడిపోవాలనుకుంటే ఆమె ఎదుర్కునే మొట్టమొదటి సమస్య, ఆర్థిక సమస్య. అమెరికాలో జీవనానికి అయ్యే ఖర్చు ఎక్కువ. ఆదాయం ఉన్నా లేకపోయినా ఈ ఖర్చులు ఆగవు. కానీ, అదృష్టవశాత్తూ, అమెరికాలో ఉద్యోగాలూ, అవకాశాలూ కూడా ఎక్కువే. ఏ స్థాయి అర్హతలున్నా, గట్టిగా ప్రయత్నిస్తే రెండు నెలల్లో ఏదో ఒక ఉద్యోగం వస్తుంది.

కానీ భర్త మీద ఆధారపడి అమెరికా వచ్చిన భార్యకు ఈ ఉద్యోగం చేసే అవకాశం "Work Permit" ఉన్నప్పుడు మాత్రమే కలుగుతుంది. అమెరికా Immigration Rules ప్రకారం అందరు భార్యలూ ఈ "Work Permit" పొందడానికి అర్హులు కారు. అందుచేత బాధితురాలికి "Work Permit" లేనట్లయితే, ఆమెకు ఉద్యోగం చేయడం సాధ్యపడదు. "Green Card" లేదా "Citizenship" ఉన్న బాధితురాళ్లకు ఈ సమస్య ఉండదు.

**Immigration సమస్య:**

భర్త నుంచి విడిపోవాలనుకునే Immigrant Women ఎదుర్కునే మరో అతి పెద్ద సమస్య, Immigration సమస్య. భర్త తాలూకు "Dependent Visa" కలిగిన బాధితురాలు, వివాహం రద్దయిన వెంటనే, ఆ "Dependent Visa" కు అర్హత కోల్పోతుంది. ఆమె "Out of Status" అయి అమెరికా వదిలి వెళ్ళిపోవాల్సి వస్తుంది. "Green Card" లేదా "Citizenship" ఉన్న బాధితురాలికి ఈ సమస్య ఉండదు. కానీ, "Greencard application" processing జరుగుతూ ఉన్న సందర్భంలో కూడా, వివాహం రద్దయిన వెంటనే, ఆ Greencard application ఇక చెల్లదు. వివాహం రద్దవక ఒక్క రోజు ముందైనా Greencard approve అయితే, ఆ Greencard కు మాత్రం ఢోకా ఉండదు.

**VAWA:**

గృహహింస బాధితురాళ్లకు అమెరికా Immigration చట్టంలో ఇంకో వెసులుబాటు ఉంది. అది VAWA (Violence Against Women Act). ఈ చట్టం ప్రకారం వేధింపులకు గురైన, కొన్ని అర్హతలున్న మహిళలకు, USCIS "Work Permit" లేదా "Greencard" ఇస్తుంది. తన Immigration పరిస్థితిని వివరించి, పూర్తి వివరాలు తెలుసుకోవడం కోసం, బాధితురాలు Immigration Attorney ని స్వచ్ఛంద సంస్థల ద్వారా సంప్రదించవచ్చు.

**International Child abduction:**

పిల్లలు లేనప్పుడు, బాధితురాలు భారతదేశం తిరిగి వెళ్ళిపోవాలని నిర్ణయించుకుంటే అది సులువుగా సాధ్యమవుతుంది. కానీ పిల్లలు ఉన్నప్పుడు, వారి తండ్రి అనుమతి లేకుండా అది సాధ్యపడదు. తండ్రి అనుమతి పత్రం లేకుండా పిల్లలను దేశం దాటిస్తే, కన్నతల్లి తీసుకువెళ్లినా కూడా, అది "Kidnapping" కిందకు వస్తుంది. తండ్రి, తల్లి పై "International Child Abduction" కేసు పెట్టవచ్చు. ఇటువంటి కేసులో, అమెరికా కోర్టు, తదనంతరం, తల్లికి పిల్లల Custody ఇవ్వకపోవచ్చు. అందువల్ల అత్యంత జాగ్రత్తతో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవాలి. Immigration Status లేక, Work permit లేక, అమెరికా వదిలి వెళ్లాల్సిన పరిస్థితుల్లో బిడ్డలను తమతో తీసుకెళ్లలేక, గత్యంతరం లేని స్థితిలో వారిని తండ్రి దగ్గర వదిలి, ఒంటరిగా భారతదేశం వెళ్లిన మహిళలున్నారు. ఇంతటి విపత్తు వచ్చేవరకూ ఆగకుండా, ముందు నుంచే ఇటువంటి పరిస్థితిని నివారించుకుంటూ, సరి అయిన సలహా సహకారాలను వినియోగించుకుంటూ ధైర్యంగా బాధితురాలు ముందుకు అడుగులు వేయాలి.

భారతదేశంలో, అయినవాళ్ల మధ్య ఇటువంటి సమస్య ఎదుర్కోవడానికి, అమెరికాలో తనవారెవరూ లేనప్పుడు ఇటువంటి సమస్య ఎదుర్కోవడానికి చాలా తేడా ఉంది. కానీ అమెరికాలో సహాయం చేసే స్వచ్ఛంద సంస్థలూ చాలానే ఉన్నాయి. కావలసిందల్లా, అడగడమొక్కటే! ఎన్ని సంస్థలు ఎంత సాయం చేసినా, అందరి కంటే ఎక్కువ సాయం బాధితురాలు తనకు తానే చేసుకోవాలి. మనస్థైర్యం కోల్పోకుండా, తన కోసం, తన పిల్లల కోసం, పోరాడుకుంటూ ముందుకు సాగాలి. గెలుపు దక్కించుకోవాలి!

# మరో వత్సరం

- చెరుకూరి రాజశేఖర్

మరియొక వత్సరంబొచ్చెన్

మరి అది యేమి మార్పును దెచ్చెన్

ఎవరో వచ్చి తెచ్చెడి మార్పును మరువవలె

స్వయం సిద్ధుడవై స్వభుజమును చరుచుకొనవలె

పదుగురు నిన్ను ఏమార్చురే గాని

మార్చరను నిజమును తెలుసుకొనిన

ఓదార్పుల అక్కర నీకు కల్గక

మంచి మార్పుకు నొక ఉదాహరణగ భాసిల్లెదవ్

నీ మనసునున్నట్టి నీ ఆశ కోరికల్

ఎట్లు సాధించవలెనో నీకే తెలియని ఎడల

పదుగురి ఊహల కాంక్షలు నీ మీద జొప్పెదరు

ఏమరపాటుని వదిలి కలలను సాధింపుడు

మనసు గెలవని నాడు

బ్రతుకు నిలిచినా మోడు

నీ దశకు నీ దిశకు నీవే తోడు

ఇకనైన వినుడు నీ మనసు గోడు

నీవే పరిపాలించవలె నీ హృదయ రాజ్యంబు

పదుగురు మెచ్చుననుచు చేయకు యే కార్యంబు

మనసు వాంఛను గౌరవింపుడు ప్రతి పర్యాయంబు

ఎవ్వరికీ కలుగజేయక యే అపకారంబు

# SAT ACT PREP
## Score Guarantee Program

Y2 Academy – Action Achievement Advancement – 1995

New SAT – At least 270pt. Increase or Minimum 1500pt. (1600 Perfect)

ACT – At least 6pt. Increase or Minimum 33pt. (36 Perfect)

### Y2 Academy Ellicott City Perfect Scores
- Mae Abdullah (Atholton High)
  Perfect Score in SAT English 800
- Mayur Krishna (Centennial High)
  Perfect Score in SAT Math 800
- Michelle Munn (Long Reach High)
  Perfect Score in ACT English 36

### Y2 Academy Students 1500 (and above) in SAT
Mae Abdullah (Atholton High)
Mayur Krishna (Centennial High)
Chae Rin (Atholton High)
Chaitanya Murali (Centennial High)

### 2017 Fall Semester
SAT Course : October 21, 2017 - March 8, 2017
ACT Course : October 21, 2017 - April 13, 2018

### 2017 Winter Semester
SAT Course : December 23, 2017 - March 8, 2017
ACT Course : December23, 2017 - April 13, 2018

### Y2 Students 1450 (and above) in SAT
Kiran Yarlagadda (Centennial High)
Soomin Cho (Atholton High)
Balaji Kodali (Centennial High)
Justin (Marriotts Ridge)

8659 Baltimore National Pike, Ellicott City, MD 21043 ellicottcity@y2academy.com | 443.574.5249 | www.y2academy.com



Primatech Solutions Inc
Success Comes with Connectivity

## Primatech Solutions Inc.
6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com



CVATax
Comilang & Varghese Associate

301-910-6876

## CVATax
Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com



CURIE LEARNING
learning with the leader ...
www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298



yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

## YUVA Dance Academy
3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# Our Proud Sponsors


Greater
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

**K C Accounting & Tax Services**
Madhavilatha Chintalapati, CPA
9372 Paragon Way, Owings Mills MD 21117
Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393

KC
ACCOUNTING & TAX SERVICES

ITIN - Certified Acceptance Agent

Authorized IRS e-file Provider

RELIS LLC
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# సంక్రాంతి కవితలు

- సుపాణి



## సంక్రాంతి శోభ

ధాన్యలక్ష్మినెపుడు,  దండిగా గొల్చిన
సస్యలక్ష్మి బొందు! సంతసమ్ము!
ఆరుగాలమందు ఆతండు శ్రమకోర్వ
ఫలితమొచ్చుగాదె ! పరువు నిలిపి

గొబ్బియమ్మ బెట్టి , గోముగా పూజించ
ఆలజాతినంత , ఆదుకొనుటె
బంతిపూలు జల్లి , భక్తితో పూజింప
సర్వ శుభములొసగు!! సస్య లక్ష్మి

మొదటి పంటదెచ్చి , ముందుగా తల్లికి
అందజేయ శుభములంది వచ్చు
ఇంటి ఇల్లాండ్రతో,  నింపుగా పొంగళ్ళు
పొంగజేయ మాత పొంగిపోవు!

బసవన్న తలయూపి, భూరిగా దీవించు
గంగడోలు నిముర,  గలుగు శాంతి
పాతవస్త్రములివ్వ,  పంక్తిగా పొగడును
గంగిరెద్దు వాడు గారవమున

హరిదాసు కీర్తనల్ ఆలకించిన జాలు
పర్వదినములందు, పరమ హితము!
పాడి పంటల తల్లి !పారవశ్యమునంది
దీవనమ్ము లిచ్చు , దివ్యముగను

## సంబురాల సంక్రాంతి

ముగ్గులేయగల్గు ముదితలే కరువైరి
ఫ్లాటు కల్చరువొచ్చి పాడుజేసె
పిండివంటలు దినెడు పిల్లలే గనలేము
పిజ్జ బర్గరులొచ్చి పిప్పిజేసె
పంటచేలు లేవు పాడిపశువులు దగ్గె
నగర జీవనమ్ము నడచి రాగ
నడక మరచునట్టి నాగరకమ్మే హెచ్చి
రోగ బాధలన్ని మోజుపడెను
పల్లె బ్రతుకుల పల్లేరు పట్నమాయె
మనిషి మనిషిని గదిపిన మాట రాదు
ఏడ సంక్రాంతి సంబుర? మ్యేడ సుఖము?
ఎండమావుల దలపోయు ఎదురు బాట.

ఆడువారుగూడ ఆదర్శమహిళలై
ఆర్ధికముగ నేడు ఆదుకొనిరి
ర్యాంకు తీరులొచ్చి రాతలే మార్చెను
జాబు విపణి యందు, జాగులేదు.

చదువునేర్చు వారి సంఖ్యలుబెరిగెను
చక్కగాను బ్రతుకు సాగు లాగు!

మానవత్వమందు మార్పులువచ్చిన
ధరణి తలము నాక ధామమేను
విద్యయిచ్చు విలువ వెకిలిగా జూడకు!!
పరులదేశమందు పరిమళించు!
విద్యనేర్వకున్న వింతయౌ జంతువే!!
కలిసి నడువలేడు కాలగతిన!

# తైలవర్ణ చిత్రాలు






ఈ చిత్రాలను చూడగానే జీవం ఉట్టిపడుతున్నాయి కదూ..ఇవి ఇంటర్నెట్ లో నుండి డౌన్‌లోడ్ చేసినవి కాదు సుమా...ఇవి స్వయానా మన TAM సభ్యురాలు వైద్య వరద గారు తన స్వహస్తాలతో గీచిన (జీవం పోసిన) చిత్రాలు. వీరు రవి కొప్పరపు గారి సతీమణి. ఇంకెందుకు ఆలశ్యం...ఈ కళాకారిణి ప్రతిభకు జేజేలు చెబుదామా...? ముందు ముందు మరెన్నో మంచి చిత్రరాజాలు గీయాలని TAM మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.



# TAM రూబిక్స్ , చెస్ ఛాంపియన్ షిప్





TAM పిల్లలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించిన రూబిక్స్ క్యూబ్ మరియు చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 6-10 సంవత్సరాల లోపు వారికి, 11-15 సంవత్సరాల వారికి విడి విడిగా పోటీలు నిర్వహించగా క్రింద పేర్కొన్న బాల బాలికలు విజయం సాధించారు. తొలిసారిగా రూబిక్స్ క్యూబ్ మరియు చెస్ పోటీలు నిర్వహించిన TAM కార్యక్రమానికి అతి తక్కువ సమయంలోనే వచ్చిన స్పందన చూసి ప్రతి ఏడాదీ ఇలాగే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.

## రూబిక్స్ క్యూబ్ విజేతలు:

మొదటి బహుమతి: సాయి సిద్ధార్ద్ చల్లగుండ్ల

రెండవ బహుమతి: రిత్విక్ గోనుగుంట్ల

## చెస్ విజేతలు:

(పది సంవత్సరాల లోపు వారికి)

మొదటి బహుమతి: రిత్విక్ గోనుగుంట్ల

రెండవ బహుమతి: కృష్ణ సామినేని

(పది సంవత్సరాల పై వారికి)

మొదటి బహుమతి: సహానా పోటు

రెండవ బహుమతి: రిత్విక్ పులి





# Our Proud Sponsors


KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

Mamatha Dasari
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

AGISOL LLC
AGILE SOLUTIONS

8115 Maple Lawn Blvd Suite 350
Fulton, MD 20759
Phone: 301-775-2780
**Email**: Satyachalasani@agisol-llc.com



443-420-7131

Science Cosmos

LICENSED AFTER SCHOOL CARE
STEAM PROGRAMS (6+ Years)

howard-east@sciencecosmos.com || www.sciencecosmos.com/howard
www.facebook.com/howard.east.167
8480 Baltimore National Pike, #311 Normandy Shopping Center,
Ellicott City MD 21043

Paradise BIRYANI POINTE

**Paradise Biryani Pointe**
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

https://www.facebook.com/cakewalaus/
9050 Baltimore National Pike, Ste 108, Ellicott City, MD 21043
(410) 418-4387 || (410) 418-4548

Cake Wala

CAKES, PASTRIES, PUFFS.. and MORE..

Apsara day spa

ALL IN ONE BEAUTY NEEDS

(410) 744-4600
Info@ApsaraDaySpa.com
https://www.facebook.com/apsaradayspa/

**Phone**: (410) 531-8070

FREETOWN
ANIMAL HOSPITAL

**Hickory Ridge Village Center**, 6470
**Freetown Rd** # 240, **Columbia, MD** 21044
www.freetownanimalhospital.com

# ప్రముఖ భారత శాస్త్రవేత్తలు - **శుశ్రుతుడు**




- వెంకట్ నల్లమోతు


అర్ధరాత్రి ఘడియలో తలుపు తట్టిన శబ్దం వినపడి లేచాడు శుశ్రుతుడు. "ఎవరది" అని గట్టిగా కేక వేశాడు. "నేనొక బాటసారిని శుశ్రుతా!" అని సమాధానం వినపడింది. "దేశాటన చేస్తూ కాశీ వచ్చాను. దుర్భాగ్యవశాత్తూ ఒక ప్రమాదం ఎదురయ్యింది. నీ సహాయం కొరకు వచ్చాను!" ఇది విని శుశ్రుతుడు తలుపు తెరవగానే బయట నిలబడిన యాత్రికుడు సాష్టాంగ ప్రణామం చేసి తల పైకి ఎత్తాడు. శుశ్రుతుడికి ఆ యాత్రికుడి కన్నీళ్ళతో పాటు ముక్కు మీద లోతైన గాటు మరియు రక్తం కనబడినవి.

"లే నాయనా, లోపలికి రా! చింతించకు అంతా మంచి జరుగుతుంది!" అని సర్ది చెప్పి శుశ్రుతుడు ఆ యాత్రికుడిని తన ఇంటిలో ఒక గదిలోకి తీసుకు వెళ్ళి పట్టా మీద కూర్చోబెట్టాడు. ముఖాన్ని నీళ్ళతో పిదప మూలికలతో శుభ్రం చేశాడు. "ఈ పాత్రలో ఉన్న పానీయం పూర్తిగా త్రాగు నాయనా!" అని ఒక రాగి చెంబులో యాత్రికుడికి మద్యం అందించి శస్త్రచికిత్సకి సన్నాహాలు ప్రారంభించాడు శుశ్రుతుడు. మొదట ఆవరణలో పెరిగిన చెట్టు నుండి ఒక ఆకును తీసుకువచ్చి యాత్రికుడి ముక్కు మీద పెట్టి కొలతలు తీసుకున్నాడు. కత్తి మరియు పటకారు సహాయంతో యాత్రికుడి బుగ్గమీద సన్నగా గాటు పెట్టి ఒక పొర చర్మం జాగ్రత్తగా వేరు చేశాడు. యాత్రికుడు నొప్పితో మూలిగాడు కాని మద్యం అతని అవగాహన శక్తిని తగ్గించేసింది. బుగ్గమీది గాటుకి కట్టు కట్టి శుశ్రుతుడు ఆ యాత్రికుడి ముక్కులోకి జాగ్రత్తగా రెండు గొట్టాలను పంపించి వాటి సహాయంతో కోసిన చర్మాన్ని గాయం అయిన ప్రదేశానికి మార్చిడి చేశాడు. నేరుగా ఆ పొరని గాయం ఆకారంలోకి అచ్చుపోసి ముక్కుని మధురం, ఎర్ర చందనం మరియు కస్తూరి పుష్పం నుండి వెలికితీసిన పొడితో అద్దాడు. దానిపై దూదిని పెట్టి, నువ్వుల నూనె చల్లి కట్టు కట్టాడు. యాత్రికుడు తెలివిలోకి వచ్చాక అతనికి ఏ సమయానికి ఏం తినాలో తినకూడదో, వేసుకోవలసిన మూలికలు మరియూ ద్రవ్యాల జాబితా ఇచ్చి మరల కొన్ని వారాల తరువాత రమ్మని చెప్పి శుశ్రుతుడు ఆ యాత్రికుడిని సాగనంపాడు.

ఈ విధంగా శుశ్రుతుడు దాదాపు మూడు సహస్రాల కిందట ముక్కుకి చేసిన శస్త్రచికిత్స ఇవాళ "రైనో ప్లాస్టీ" అని పిలువబడుతుంది. ఏ రకంగా చూసినా శుశ్రుతుడిని సున్నిత వైద్యానికి ఆద్యుడని (Father of Plastic Surgery) చెప్పుకోవచ్చు. పురాణాల ఆధారంగా చూస్తే శుశ్రుతుడు ఋషి విశ్వామిత్రుడి వారసుడు. ఇతను క్రీస్తుపూర్వం 26 శతాబ్దంలో జన్మించాడని



చరిత్రకారుల అంచనా. వారణాసి రాజు దివోదాసి ధన్వంతరి గురుకులం వద్ద శుశ్రుతుడు వైద్య శాస్త్రం మరియు శస్త్రచికిత్స నేర్చుకున్నాడు. విద్యాభ్యాసం ముగించిన పిదప వారాణాసిలో స్థిరపడి శస్త్రచికిత్సలోనే కాకుండా వైద్య శాస్త్రంలో ఇతర రంగాల్లో కూడా నైపుణ్యం సాధించాడు. జీవిత కాలంలో ఔపాసన పట్టిన వైద్య జ్ఞానం "శుశ్రుత సంహితం" అనే గ్రంథం రూపంలో ప్రపంచానికి బహూకరించాడు శుశ్రుతుడు. శుశ్రుత-సంహితం ఆయుర్వేదానికి పునాది గ్రంథాలలో ఒకటిగా పరిగణించ బడుతుంది. శుశ్రుత సమ్హితం శస్త్ర వైద్యానికి చెందిన రెండు విభిన్న శాఖల గురించి వివరణ ఇస్తుంది: శల్య తంత్రం (Major Surgeries) మరియు శలక్య తంత్రం (Supraclavicular Surgeries)! ఈ సమ్హితంలో మూడు వందలకు పైగా శస్త్ర విధానాలు, నలభై రెండు వైద్య ప్రక్రియలు, మరియు వందకు పైగా వైద్య పరికరాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. సమ్హితం రెండు భాగములుగా విభజించటం జరిగింది: పూర్వ తంత్రం మరియు ఉత్తర తంత్రం. దీనిని మధ్య యుగంలో అరబిక్ దేశస్థులు "కితాబ్-షాహ్ షూన్-అ-హింద్" మరియు "కితాబ్-ఐ-శుశ్రుద్" పేరున అనువదించారు. గ్రంధం ఆంగ్లానువాదం 1,700 పేజీలు అంటే ఎంత విస్తారమైందో ఊహించండి.






ఈ సంహితంలో శుశ్రుతుడు వివరించిన విషయాలు ప్రాచీన భారత దేశం వైద్య రంగంలో ఎంత అధునాతన స్థాయిలో ఉండేదో అనేదానికి సాక్ష్యం. ఉదాహరణకి ప్రపంచంలో మొట్ట మొదట "సిజేరియన్" శస్త్ర-వైద్య విధానాన్ని సూచించింది శుశ్రుతుడు. మూత్ర మార్గంలో రాళ్ల వెలికితీత, విరిగిన ఎముకల చికిత్స మరియు కంటి శుక్లాల చికిత్స గురించి వివరణాత్మక సమాచారం అందించాడు. నాడిశాస్త్రం (Neuroscience) మరియు నాడిశస్త్రచికిత్సకి (Neurosurgery) కూడా శుశ్రుతుడు ఎన్నో ఉపకారాలు చేశాడు. తన సంహితంలో తలకి సంబంధించిన నరముల (Cranial Nerves) గురించి సుదీర్ఘ వివరణలు ఇచ్చాడు. జోసెఫ్ లిస్టర్ కంటే ఎన్నో శతాబ్దాల ముందు సూక్ష్మజీవుల నిర్మూలన (Apsesis) సిద్ధాంతాన్ని శుశ్రుతుడు మొదట వివరించాడు. చికిత్సకు మునుపు రోగికి మద్యం అందించడం ద్వారా శుశ్రుతుడు మత్తు మందుకి (Anasthesia) కూడా అగ్రగామి అనుకోవచ్చు. తన సంహితంలో వైద్యుడికి అవసరం అయ్యే సాధనాలు 101 రకాలుగా విభజించాడు. శుశ్రుతుడు ఆవిష్కరించిన పరికరాల్లో సంధంస యంత్రాలను వైద్య రంగంలోని మొదటి "స్ప్రింగ్ ఫోర్సెప్స్" మరియు "డ్రెస్సింగ్/డిస్సెక్షన్ ఫోర్సెప్స్"గా పరిగణించవచ్చు. పక్షులు మరియు జంతువుల ఆకారాల ప్రకారంగా శస్త్ర పరికరాలని క్రమబద్ధీకరణ చేసిన శుశ్రుతుడి వ్యవస్థ ఈ రోజుకీ వాడుకలో ఉంది అంటే అతడి ఘనత నైపుణ్యం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు! శుశ్రుతుడు మంచి గురువుగా కూడా విఖ్యాతి చెందాడు. వైద్య రంగంలో నిపుణులవ్వాలంటే సిద్ధాంతాన్ని (Theory) కాకుండా ఆచరణ జ్ఞానం (Practice) కూడా కలిగి ఉండాలనే వాడు. ఈ ప్రకారంగా శిష్యులను మృతదేహాల మీద పరిశోధన సాగించమని ప్రోత్సహించేవాడు.


వైద్య రంగం, ముఖ్యంగా శస్త్రచికిత్సా రంగానికి శుశ్రుతుడు చేసిన సేవలకు ఆధునిక యుగంలో పూర్తి గుర్తింపు నేటికీ లేదు. శాస్త్రవేత్తగా భారత దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి శుశ్రుతుడు అందించిన జ్ఞానం మనం మరువకూడదు.

# సిసలైన సంతోషం

అన్ని దానాల్లోనూ విద్యా దానం గొప్పది అంటారు. నిజమే..ఎందుకంటే విద్య ఉద్యోగాన్నిస్తుంది. తద్వారా ఉద్యోగం జీవనాన్నిస్తుంది. అమెరికాలో 12వ తరగతి వరకు విద్య ఉచితం కాబట్టి, చదువుకునే పిల్లలు ఆకలితో ఉండక, కడుపు నిండా తినగలిగితే వారు ఇష్టంగా చదువుకోవడానికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. అలాగే శారీరకంగా, మానసికంగా తిండి సంపాదించుకోలేని దీనావస్థలో ఎంతో మంది ఉంటారు. "అన్నదాతా సుఖీభవ" అని మన పెద్దలు అనసే అన్నారు. అవసరంలో ఉన్న నలుగురికి కడుపు నిండా భోజనం పెట్టి వారి మోములోని చిరునవ్వు చూడటం కంటే సాటి వారికి ఆనందం మరెక్కడ ఉంటుంది? అంతకు మించిన సత్కార్యం ఏముంటుంది? దీనిని దృష్టిలో ఉంచుకుని TAM అధ్యక్షుడు సురేష్ గెడా పిలుపునివ్వగానే ఎంతో మంది TAM సభ్యులు ఇతర TAM స్నేహితులు తమకు తోచిన సాయం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. దాదాపు 1000 డాలర్లకు పైగా డబ్బుల సాయం అందగా మరికొంత మంది ఆహార పదార్థాలు ఇచ్చారు. దాతలు సాయం చేసిన డబ్బుతో దాదాపు 1000 పౌండ్ల నిత్యావసరాలు కొనుగోలు చేసి "హోవర్డ్ కౌంటీ ఫుడ్ బ్యాంక్" కి అందజేసి TAM సభ్యులు అనిర్వచనీయమైన అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు TAM అధ్యక్షుడు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేయడమే కాక ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడంలో ముఖ్య భూమిక వహించిన TAM కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ యరమల, నాగప్రసాద్ గణపనేని, అను ఓరుగంటి, కళ్యాణి సుంకిరెడ్డి, హర్ష పెరమనేని, శివ వాసిరెడ్డి, రవి దాసరి, బిందు తాడివాక, రాజ్ గుడ్ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆహార పదార్థాల సేకరణకు సహకారం అందించిన పారడైస్ ఇండియన్ కుజీన్, Y2 అకాడెమీ, గోదావరి రెస్టారెంట్ మరియు క్యూరి లర్నింగ్ సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇది కదా సత్కార్యం .. ఇదే కదా కర్తవ్యం
ఇది కదా సంతోషం .. ఇదే కదా సౌభాగ్యం
ఇది కదా మానవత్వం .. ఇదే కదా సద్భావం
ఇది కదా సంపూర్ణం .. ఇదే మన TAM వర్ణం




Frozen Food


స్వాగతం!
సుస్వాగతం!!
TAM
Dartmouth
University
NORTHBAY
QUAKER OATS
Honest
simply
6 LB CLUB SIZE

TRISTAR REALTY, INC.

*Venkat Gurram*
*Realtor®*



*Cell: 765-702-4695*
*Office: 410-740-1050*
*Fax: 410-740-1051*
*Email: rvgurram@gmail.com*
*www.Mytristar.com*

OpenBox SOLUTIONS, INC.

2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
**Phone:** 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY

3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043

**Kiran Kumar**
REALTOR®



Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com

Each Office is Independently Owned and Operated

GODAVARI
Truly South Indian

**Godavari**
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
**Phone**: 301-977-8600
**Email**: md@godavarius.com

Telligen Tech
Information Technology Services

- ✓ Data Warehousing
- ✓ Application Development
- ✓ Project Management
- ✓ Business Intelligence
- ✓ Identity and Access Management

**Telligen Tech**
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

AGISOL LLC
AGILE SOLUTIONS

8115 Maple Lawn Blvd Suite 350
Fulton, MD 20759
Phone: 301-775-2780
**Email**: Satyachalasani@agisol-llc.com

# క్రిస్మస్ వేడుకలు

## TAM - ZION CHURCH

డిసెంబరు 23, 2017 న స్థానిక కివానీస్ వాలా పార్క్ లో TAM మరియు ZION చర్చి వారు సంయుక్తంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు, కార్యక్రమంలో పాల్గొన్న దాదాపు 250 మందిని విశేషంగా అలరించాయి. TAM ప్రెసిడెంట్ సురేష్ గెడా ప్రారంభోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. క్రిస్మస్ గీతాలు, పిల్లల స్పెల్లింగ్ బీ నాటిక, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన ఫాదర్ ఆండ్రూ గారి ఆశీర్వచనం, శాంతా తాత తో ఫోటోలు, చిన్నారులకు మరియు సభ్యులకు బహుమతులు, పసందైన భోజనం తో ఆద్యంతం ఆనందంగా సాగింది. TAM వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ గణపనేని గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ముఖ్య భూమిక వహించిన ప్రసాద్ గణపనేని గారికి, చైర్మన్ రాజశేఖర్ యరమలకు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు, TAM సెక్రెటరీ మురళి బచ్చు కు, కార్య నిర్వాహక సభ్యులకు, ఫొటోగ్రఫీ సహకారం అందించిన వంశీ గంధం, శాంతి కుప్పిలి గార్లకు, ZION చర్చి తరఫున బ్రదర్ బెంజిమెన్, బ్రదర్ వంశీ, బ్రదర్ విజయ్, బ్రదర్ కరుణ్ తదితరులకు TAM ప్రెసిడెంట్ కృతజ్ఞతలు తెలియజేసి ప్రతి ఏడాదీ ఇలాగే ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తపరిచారు.




ZION CHURCH
INTERNATIONAL
ZION-CHURCH.ORG
THE CHRISTMAS COUNTY
YOURSELF


THE CHRISTMAS COUNTY
SPELLING BEE
ZION-CHURCH.ORG
Have
YOURSELF
A
Merry
LITTLE
Christmas


THE CHRISTMAS COUNTY
ZION CHURCH
INTERNATIONAL
ZION-CHURCH.ORG
#7
#5
Telugu Association of Maryland


మేరీలాండ్ తెలుగు సంఘం
TAM
EXIT


ZION CHURCH
INTERNATIONAL
ZION-CHURCH.ORG
G BEE
YOURSELF
Association of M








THE CHRISTMAS COUNTY
SPELLING BEE

Call: 443 620 DECO

SS EVENT DECORS

Affordability | Sensational | Eye-Popping Décor

Balloon, Fabric & Flower Decorations for any Event

BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES

WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS

Contact us at : sseventdecors@gmail.com



BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

Abacus | Maths | English | G.K

AS LOW AS $79 per month

ROCKVILLE 301-744-0000

ELLICOTT CITY 410-698-1700

GERMANTOWN 301-540-3330

OWINGS MILLS 410-324-3000

https://www.bestbrains.com



ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE



ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE



PerigonSoft

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com



TRIGINT SOLUTIONS

- ✓ IT Consulting
- ✓ Business Process Mgmt.
- ✓ IT Training
- ✓ Quality Assurance

TRIGINT Solutions
22D Montgomery Village Ave, Gaithersburg, MD 20879
**Office:** (240) 654-5757 | **Fax:** (410) 649-5261
**Email :** info@trigintsolutions.com
www.trigintsolutions.com



**Phone**: (301) 474-9600


BUSINESSINTEGRA
TOGETHER » IT IS DONE

6550 Rock Spring Dr #600,
Bethesda, MD 20817
www.businessintegra.com

# TAM Patrika CROSSWORD

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Answers, Winners names, and names of all people who have correctly answered will be announced in the next edition of TAM Patrika.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the right to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**




**ACROSS:**

1. 2017 Oscar Best Picture (9)
5. Move Forward by dragging body (5)
6. Unpaved Lane (5)
8.Widely Honored (6)
10.Slang of a Language (5)
11.Study of Sound (6)

**DOWN:**

2.Not a Copy (8)
3.Drink of Gods (6)
4. Empty Space (6)
7. Events in Successive Years (6)
9.Flourescent Light (4)

# Our Proud Sponsors

PACE
COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

## PACE Computer Solutions, Inc

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone**: (443) 539-0290
**Fax** : (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

## POLAR IT

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

**PMP Easy.com**

46838 Willowood Pl, Sterling, VA 20165
**Phone:** (571) 488-1520
**Email:** MyPMP@PMPEASY.com
**http://www.pmpeasy.com**

**Streams Inc**

- Consulting
- Recruitment
- Placement

**100 West Road, Suite 300**
**Towson MD 21204**
**(410)929-7087 (Main)**
**(410)988-3207 (Fax)**

**Children's Manor**
MONTESSORI SCHOOL

4465 Montgomery Rd, Ellicott City, MD 21043
**Phone:** (410) 461-6070
**Email:** ellicottcity@childrensmanor.com
**http://www.childrensmanor.com/ellicottcity/**

**ENTMatrix, Inc.**

3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
**http://www.entmatrix.com**

**Soma Barman,** Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



**THE BOB LUCIDO TEAM**
*of* Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

**MATHNASIUM**
The Math Learning Center

3290 Pine Orchard Ln, Ellicott City, MD 21042
**Phone:** 443-863-MATH (6284)
**Email:** ellicottcity@mathnasium.com
**http://www.mathnasium.com/ellicottcity**

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Archana Kathi
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership


Srini Dama
TAM Creative IT


Sainath Bandari
Event Management


Kishore Korrapati
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Social Media


Anitha Muthoju
Womens Forum


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Decoration


Srinivas Potu
Spiritual


Apparao Pathuri
Telugu Literature


Smitha Bodepudi
Kids Activities


Vamshi Gandham
Photography


Harish Kukatla
By-laws


Harsha Peramaneni
Volunteer Services


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Vamshi Ingu
Transportation


Vijay Aluru
Awards Committee


Haritha Chintapally
Womens Sports

# EXECUTIVE COMMITTEE
## Co-Chairs


Ravi Kopparapu
TAM Patrika


Srini Pigilam
Cultural


Bharath Reddy Vatti
Food Committee


Kiran Kumar Chandra
Event Management


Mrudula Mallina
Womens Sports


Ramarao Tulluri
Sports


Hari Kothurthi
Election


Srujana Nadella
Decoration



Ram Sista
Volunteer Services


Srini Tirumalasetti
Finance Audit


Ravi Dasari
Community Services


Bindu Tadivaka
Social Media


Rajasekhar Gudla
Social Media


Baby Reddy Seelam
Hospitality


Shafi Syed
Awards Committee


Shanti Kuppili
Photography

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము (http://www.tamaryland.org/tam-patrika-details.html).

TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి వెలువడుతుంది. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రోత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**

మేరీలాండ్ తెలుగు సంఘం TAM TELUGU ASSOCIATION OF MARYLAND